తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
2 సెప్టెంబర్ 2025
పేజీలు : 08




కాసుల వేటలో అధికారి అభాసుపాలు

## కన్నెపల్లి తహసీల్దార్‌కు షోకాజ్ నోటీసులు!


- జనంసాక్షి కథనానికి స్పందన

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 1, (జనంసాక్షి) :** కాసుల వేటలో అధికారి అబాసుపాలు అనే కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. జనంసాక్షి పత్రికలో వచ్చిన కథనానికి సమాధానం ఇవ్వాలని కన్నెపల్లి తహసీల్దార్ శ్రావణ్ కుమార్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కాగా షోకాజ్ నోటీసుల జారీపై ఏమని సమాధానం ఇవ్వాలో తెలియక తర్జనబర్జన పడ్డారు. జనంసాక్షి కథనం ప్రచురితం కావడంతో తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న యవ్వారం మొత్తం పూస గుచ్చినట్లు వివరించారు.

# నేనే రాజు.. నేనే మంత్రి..

- ఇది కన్నెపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగి తీరు
- ఆయన కరుణిస్తేనే పనులు
- వేరే సిబ్బంది వద్దకు వెళితే పెండింగే..

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 1, (జనంసాక్షి)** బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కార్యాలయానికి నేనే రాజు, నేనే మంత్రి అనే చందంగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగి వ్యవహారిస్తున్నాడనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పెద్ద సార్ ను గ్రిప్ లో పెట్టుకొని ఆఫీస్ కు వచ్చే రైతులపై పెత్తనం చెలాయిస్తున్నాడు. మిగతా కార్యాలయ సిబ్బంది ఎవరు ఏపని చెప్పినా అది పెండింగ్లో పెట్టడమే అతని పని సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో పనులు కావాలంటే ముందుగా మీ సేవా వద్ద దరఖాస్తు చేసుకొని, అట్టి దరఖాస్తును తహసీల్దార్ కార్యాలయంలో అప్పగిస్తే ఒక పద్ధతి ప్రకారం గిర్ధవర్, నాయబ్ తహసీల్దార్ క్షుణ్ణంగా పరిశీలించి తహసీల్దార్ నివేదిక సమర్పిస్తేనే అట్టి ఫైల్ అప్రూవల్ అవుతుంది. కాని కన్నెపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రాజు, మంత్రి అయిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగి చెప్పిన పనే జరగాలి, మిగతా ఉద్యోగులు చెప్పిన పని పెండింగ్లో ఉండటమే అలా జరుగుతుందని ఉద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పెండింగ్లో ఉన్న ఫైల్ కు సంబందించిన రైతు తిరిగి సదరు రాజు మంత్రిని కలిసి సమర్పించుకుంటేనే అట్టి ప్రాసెస్ లో ఉంటుంది, లేకపోతే ఇక ఆపని అంతే అని రైతులు అంటున్నారు. ఎందుకు పనికోసం ఇతర సిబ్బందిని నంప్రదించావా, ముందే ఎందుకు రాజు మంత్రిని కలవలేక



మిగతా 12లో..

## అభివృద్ధి పనులపై మంత్రి సీతక్కతో ఎమ్మెల్యే గండ్ర సమావేశం

**భూపాలపల్లి, సెప్టెంబర్ 1 (జనం సాక్షి):** హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని పంచాయతీ రాజ్ శాఖ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క), భూపాలపల్లి, పరకాల ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, రేవూరి ప్రకాష్ రెడ్డి పీఆర్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో భూపాలపల్లి, పరకాల నియోజకవర్గాలల్లో జరుగుతున్న రోడ్లు, వంతెనలపై అభివృద్ధి పనులపై చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులను నాణ్యతతో త్వరితగతిన గుత్తేదార్లతో పూర్తి చేయించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.



## గ్రీవెన్స్ ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించండి

- ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన కమిషనర్

**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 1(జనంసాక్షి):** గ్రీవెన్స్ ఫిర్యాదులను వేగవంతం గా పరిష్కరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.సోమవారం గ్రీవెన్స్ (ప్రజావాణి) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భం గా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా..ఇంజనీరింగ్18,హెల్త్, సానిటేషన్8, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)11,టౌన్ ప్లానింగ్41,నీటి సరఫరా1,హార్టికల్చర్2, మొత్తంగా 81 వినతులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, , డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సి హెచ్ ఓ రమేష్, ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిని కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 1 (జనం సాక్షి):** సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్‌లో ఎంపీల మద్దతు కోసం పర్యటించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల, రాజ్యాంగ పరిరక్షణ పట్ల స్పష్టంమైన అవగాహన కలిగిన సుదర్శన్ రెడ్డి ఇండియా కూటమి అభ్యర్థిగా, కూటమికి ట్రంప్ కార్డుగా నిలుస్తున్నారని అన్నారు.



## పత్తి దిగుమతులపై సుంకాన్ని రద్దు చేయడం
# పత్తి రైతులకు మరణ శాసనం

- సుంకాలను ఎత్తివేసే నోటిఫికేషన్ రద్దు చేయాలి
- ఈనెల 3న మండల కేంద్రాల్లో ధర్నాలు..
- ఎస్ కె ఎం జిల్లా సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్

**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 1 (జనం సాక్షి) :** పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాన్ని తక్షణమే తొలగిస్తున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించడం దేశీయ పత్తి రైతులకు తీరని హానికరమని తక్షణమే ఈ నోటిఫికేషన్ ను రద్దుచేసి, పత్తి రైతుల పండించిన పంటకు కనీస మద్దతు ధర క్వింటాకు 10, వేల75 రూపాయలు ప్రకటించి ఎన్నికల హామీలను అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా రైతు సంఘాల సంయుక్త సమావేశం వీరగోని శంకరయ్య అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ జిల్లా కన్వీనర్లు ఈసంపల్లి బాబు సోమిడి శ్రీనివాస్ జిల్లా నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ మైదం పాణి ఓదెల రాజన్న ఐతమ్ నాగేష్ తదితర రైతు సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పత్తి సాగుదారులకు మరణ శాసనంగా తెచ్చిన పత్తి దిగుమతి సుంకాన్ని తొలగించాలనే నోటిఫికేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దిగుమతి సుంకం తొలగింపు దేశీయ పత్తి ధరపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందనీ రైతులు పండించిన పత్తి ధర ఖచ్చితంగా తగ్గుతుందని, రైతులు మరింత బాధ, అప్పులకు గురవుతారని, ప్రధానమంత్రి మోడీ మాటలు మోసపూరితమని ఆరోపించారు. మన దేశ రైతులకు ఇచ్చే అత్యధిక ప్రాధాన్యత ఇదేనా అని ప్రశ్నించారు. గత 11



మిగతా 12లో..

# మండపాల ఏర్పాట్లపై స్వయంగా పరిశీలన

## డీజే, లేజర్ లైట్లు, నిషేధమని యవతకు సూచన



**ఆదిలాబాద్‌ప్రతినిది. (జనంసాక్షి):** ఆదిలాబాద్‌జిల్లా కేంద్రంలో ప్రతిష్ఠిం చిన గణపతి నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాట్లను పరిశీలించేందుకుస్వయంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పట్టణం లోని పలు గణేష్ మండపాల వద్దకు చేరుకుని పూజా కార్యక్రమాల్లో పాలు పంచుకుంటున్నారు. అనంతరం మండపాల వద్ద ఉన్న ఏర్పాట్లను స్వయంగా పరిశీలిస్తున్నారు. అందులో భాగంగానే పట్టణంలోని సార్వజనిక్ గణేష్ మండల్, బుక్తాపూర్ లో ఉన్న శ్రీ సాయి రాజ్ గణేష్ మండల్, రిమ్స్ వద్ద గల వినాయక మందిరాన్ని, ధోబి కాలనీ వద్దగల గణపతి మండపాలను సందర్శించారు. అనంతరం అక్కడఉన్న యువతకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సరైన సమయంలో నిమర్జనం శోభాయాత్రను పూర్తి చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఉత్సవాలలో డీజేలకు, లేజర్ లైట్లకు పేపర్లు చల్లే యంత్రాలకు అనుమతులు లేవని తెలిపారు. గణపతి మండపాల వద్ద ఉన్న పాయింట్ బుక్కులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు,కర్ర స్వామి, కే ఫణి ధర్, పోలీస్ సిబ్బంది, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు బొంపల్లి హనుమండ్లు, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ ను రద్దు చేయాలని ధర్నా




**ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆదిలాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఈ రోజు జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ప్రస్తుత కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం %CPS% ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం %OPS% ను పునరుద్ధరించాలన్న డిమాండ్‌తో ఈ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, %CPS% ఉద్యోగుల భవిష్యత్తును దెబ్బతీస్తోందని, జీవన భద్రతకు హాని కలిగిస్తోందని పేర్కొన్నారు. వృద్ధాప్యంలో కనీస భరోసా కలిగించే పాత పెన్షన్ విధానమే శాశ్వత పరిష్కారం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జేఏసీ నేతలు హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ ఆధ్వర్యంలోని అనేక సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆదిలాబాద్ జిల్లా చైర్మన్ సంద అశోక్, సెక్రెటరీ జనరల్ శివకుమార్ ,కో చైర్మన్ కే. కిష్టన్న అధ్యక్షులు %TSUTF% , టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నవీన్ కుమార్ , మూగ శ్రీనివాస్ అధ్యక్షులు %STU% , సోగల సుదర్శన్ %TTU% , మోతే శ్రీనివాస్ అధ్యక్షులు ఖతీఆ పన్నాల సంజీవరెడ్డి తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు,ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు.

# గ్రామస్తులకు అవగాహన



**కాసిపేట సెప్టెంబర్ 1( జనం సాక్షి )** బెల్లంపల్లి రేంజ్ పరిధి కాసిపేట మండలంలోని, ముత్యంపల్లి, ధర్మారావుపేట సెక్షన్లలో బుగ్గ గూడ, చింతగూడ, వెంకటాపూర్ గ్రామాలలో, సోమవారం అటవీశాఖ ఆధ్వర్యంలో , డాగ్ స్క్వాడ్ సిబ్బంది తమ యొక్క బెల్జియం సంతతి జాగిలం (హంటర్) గురించి తను చేసే పనిని గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముత్యంపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ, హంటర్ అనే జాగిలం అడవి నందు అక్రమంగా చెట్లను నరకడం, వన్యప్రాణులను వేటాడే వేటగాళ్లను తమ యొక్క చెమట వాసన పసిగట్టి నిందితులను పట్టించడం జరుగుతుందని ,ఈ మధ్య జన్నారం డివిజన్ నందు ఒక వ్యక్తి అక్రమంగా చెట్టు నరకడం చూసిన సిబ్బంది పట్టుకునే ప్రయత్నంలో భాగంగా పారిపోగా ఈ జాగిలంని చెట్లు నరకబడిన ప్రదేశం కి తీసుకెళ్లగా అక్కడ ఆ మనిషి యొక్క చెమట వాసన పసిగట్టి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ వ్యక్తి యొక్క ఇంటికి ఈ జాగిలం తీసుకెళ్లి నిందితుడిని పట్టించింది కావున అటవీ నందు అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే నిందితులను పట్టుకుంటుందని తెలియజేశారు. ఎవరు కూడా చెట్లను నరకరాదని వన్యప్రాణులను వేటాడరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది అనిల్ కుమార్, సెక్షన్ ఆఫీసర్ సత్యనారాయణ, బీట్ ఆఫీసర్ శ్రీధర్ మరియు ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు

# మాణిక్యపూర్‌లో ఆరోగ్య శిబిరం గ్రామస్తులకు అవగాహన,ఉచిత పరీక్షలు



**భీమదేవరపల్లి:ఆగస్టు 01(జనం సాక్షి)** వర్షాకాలం సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రూబీనా అన్నారు. హనుమకొండ జిల్లాభీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ లో గ్రామంలో సోమవారం ప్రత్యేక ఆరోగ్య శిబిరం జరిగింది. వంగర వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో కొంత మంది గ్రామస్థులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వంగర వైద్యాధికారి డాక్టర్ రూబీనా మాట్లాడుతూ, వర్షాకాలం రాగానే సీజనల్ వ్యాధులు విస్తరించే ప్రమాదం అధికంగా ఉంటుందని, ముఖ్యంగా జ్వరం, డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వంటి వ్యాధులపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో చెత్త పేరుకుపోవడం,నిల్వ నీరు ఉండడం వంటి కారణాల వల్ల దోమల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు ఉచితంగా జ్వర పరీక్షలు,ఆర్‌డీటీ, సీబీపీ,డెంగ్యూ, మలేరియా,చికెన్ గునియా పరీక్షలు నిర్వహించారు. అవసరమైనరో గులకు మందులు అందజేయడమే కాకుండా,కొంతమందికి ఇంజెక్షన్లు, ఐవీ ఎఫ్ చికిత్సలు అందించారు. ప్రజలు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలనిఅనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చు చేయవద్దని వైద్యులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ పరిశుభ్రత పాటించడం, దోమల నివారణ చర్యలు తీసుకోవడం, తాగునీటిని మరిగించి వాడుకోవడం వంటి జాగ్రత్తలను పాటించాలని గ్రామస్థులను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రహమాన్, డాక్టర్ రూబీనా, డాక్టర్ దినేష్, సూపర్‌వైజర్ వాణి, ఏఎన్ఎమ్ రఫత్ పాల్గొని గ్రామస్తులకు వైద్య సేవలు అందించారు.

# బీసీ బిల్లును హర్షం వ్యక్తం చేస్తు రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



**ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి):** అసెంబ్లీ సమావేశాలలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీల బిల్లును ఆమోదిం చడాన్ని స్వాగతిస్తూ సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబెడ్కర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రావులకు పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఘనత కాంగ్రెస్ పార్టీకె దక్కుతుందన్నారు. 10 ఏళ్ళు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం బీసీలను అనగదొక్కారని.. కేసీఆర్ చేసిన బిసి బిల్లు బిసిలకు మరణ శాసనం అయ్యిందని ఆరోపించారు. కానీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కులఘనన చేసి పకడ్బందీగా బిసి బిల్లు తెచ్చి బిసిలకు రాజకీయ సుస్థిర స్థానం కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రజా పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ఆశయాల మేరకు ఎవరి జనాభా ప్రకారం వారి వాటా ఉండాలన్న లక్ష్యం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కాంగ్రెస్ శ్రేణులు ప్రజల్లోకి ఈ విషయాన్నీ విస్తృతంగా తీసుకువెళ్లి అవగాహన కల్పించాలని కోరారు. బిల్లుకు మద్దతు తెలిపిన ప్రతిపక్ష నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ చర్యలను సమాజం సంపూర్ణంగా స్వాగతించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మునిగేల నర్సింగ్, మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, మాజీ టౌన్ అధ్యక్షులు వసీం,మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి పెంచడానికి ఉద్యోగులు సమిష్టి కృషి చేయాలి

## ఏరియా జనరల్ మేనేజర్ ఏ రాజేశ్వర్ రెడ్డి



**భూపాలపల్లి, సెప్టెంబర్ 1 (జనం సాక్షి)** :భూపాలపల్లి ఏరియా సింగరేణి జిఎం కార్యాలయం లో ఆగస్టు నెలలో జరిగిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, ఉత్పత్తి, రవాణా పై సమీక్ష సమావేశం జిఎం రాజేశ్వర్ రెడ్డి నిర్వహించారు అదేవిధంగా సాధించిన ఫలితాలను విడుదల చేశారు భూగర్భ గనులు ఉపరితల గనులు కలిపి బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 2.75 లక్షల టన్నులు కు గాను, సాధించిన ఉత్పత్తి 2.02 లక్షల టన్నులు చేయడం జరిగింది (సాధించిన ఉత్పత్తి శాతం 73) రోజువారీగా యావరేజ్ ఉత్పత్తి 6505 టన్నుల ఉత్పత్తి సాధించారు. అదేవిధంగా బొగ్గు రవాణా లక్ష్యం 2.75 లక్షల టన్నులు కు గాను బొగ్గు రవాణా 2.08 లక్షల టన్నులు చేయడం జరిగింది ( బొగ్గు రవాణా శాతం 75) రోజు వారీగా యావరేజ్ రవాణా 6694 టన్నులు రవాణా జరిగింది. ఓపెన్ కాస్ట్ కేటీకే ఓసీ 2 %ం% 3 ఓబీ రిమూవల్ 23.50 క్యూ మీ సాధించారు. అదేవిధంగా సెప్టెంబర్ నెల 3.18 లక్షల టన్నులుగా లక్ష్యాలను నిర్దేశించుకుంటూ ఈ సందర్భం గా భూపాలపల్లి ఏరియా జీఎం మాట్లాడుతూ .ఉత్పత్తి పెంచడానికి ఉద్యోగులందరు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు . గైర్ హాజరు శాతాన్ని తగ్గించడానికి గనుల వారిగా గైర్ హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని తెలియచేసారు. భారీ యంత్రాలు ఎస్ డి ఎల్ సి పని గంటలను పెంచడానికి కృషి చేయాలని సూచించారు, ఉద్యోగులు అందరూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని రక్షణ విషయంలో రాజ పడేదే లేదని కారుణ్య నియమకాలు వెంట వెంటనే ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు అన్నారు.

## తేనెటీగల పెంపకం పై శిక్షణ తరగతులు ప్రారంభించిన: ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి




**భూపాలపల్లి, సెప్టెంబర్ 1 (జనం సాక్షి):**తేనెటీగల పెంపకం పై శిక్షణ తరగతులు ప్రారంభం భూపాలపల్లి ఏరియా సింగరేణి లో గడ్డిగానిపల్లి గ్రామం సోమవారం రోజున తేనెటీగల పెంపకము శిక్షణ కార్యక్రమాన్ని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వ ర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు అనంతరం మాట్లాడు తూ . ఈ తేనె తీగల పెంపకము శిక్షణ తరగతులు సింగరేణి వ్యాప్తం గా 3 ఏరియా లను కేటాయించగా అందులో మన భూపాలపల్లి కేటీకే ఓసి 2 ప్రాజెక్ట్ ను ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా సి ఎస్ ఆర్ నిధుల నుంచి 24,95,500 రూలు కేటీకే ఓసి 2 కి నిధులు కేటాయించారు. మనబ్ కళ్యాణి వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యం లో పెంపకం ఒక వారం పాటు శిక్షణ సుమారు 100 మంది మహిళలకు కి ఇస్తాం అన్నారు. ఈ కార్యక్రమం తో పాటు సింగరేణి సంస్థ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ద్వారా చదువుకున్న వారికి 36 రకాల ఉచిత కోర్సులు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలి. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ ఎస్ ఓ టు జి ఎం ఏరియా ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ పోషమల్లు ,ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, కేటీకే ఓసి-2 ప్రాజెక్టు ఆఫీసర్ శ్యాంసుందర్ ,కేటికే ఓసి -2ప్రాజెక్టు మేనేజర్ రమాకాంత్ , సీఎం ఓ ఏ ఐ ప్రెసిడెంట్ ఎండి నజీర్ ,కేటికేఓసి -2 ప్రాజెక్టు ఇంజనీర్ కృష్ణయ్య , కేటికే ఓసి -2 ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ గందు శ్రీను , సంక్షేమ అధికారి ప్రశాంత్ , ట్రైనర్ రాజ్ వాలియా, గురుప్రీత్ సింగ్ కో ఆర్డినేటర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేష్, ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## శంకరం తండా కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా భూక్య హనుమ నాయక్



### కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 1(జనం సాక్షి):** శంకరం తండా కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా భూక్య హనుమ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ తెలిపారు. సోమవారం మండలంలోని శంకరం తండా గ్రామంలో నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు శంకరం తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా భూక్య హనుమ నాయక్, ప్రధాన కార్యదర్శిగా జరుపుల శ్రీనులతో పాటు కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య హనుమ నాయక్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో రెండవ సారి గ్రామ అధ్యక్షుడిగా అవకాశాన్ని కల్పించినందుకు గ్రామ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామం నుండి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మండల ఉపాధ్యక్షులు ఈర్యా నాయక్, మండల కార్యదర్శి చెవ్వ వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్, మాజీ సర్పంచ్ భద్రు నాయక్, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ అమీరొద్దీన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, జల్లి గ్రామ అధ్యక్షులు బాలు నాయక్, మాజీ ఉప సర్పంచ్ శోభన్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు గుగులోత్ నాని, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 1(జనం సాక్షి):**వరంగల్ యోగాసన స్పోర్ట్స్ అసోస యేషన్ వారి ఆధ్వర్యంలో అనమకొం డలో ని సాయిబాబా దేవాలయ ప్రాంగణం లో జరిగిన వరంగల్ జిల్లా స్థాయి యోగాసన పోటీలు 2025 ఈ పోటీలలో కరీమాబాద్ కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు టి పవన్ కుమార్ మొదటి స్థానం మరియు సంజయ్ భరద్వాజ మూడవ స్థానం సాధి ంచి నిర్మల్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపల్ దాసు సతీష్ మూర్తి తెలిపారు పాఠశాల ఆవర ణలో విద్యార్థినీ విద్యార్థులను అభినం దించి రాష్ట్రస్థాయిలో కూడా పథకాలు సాధిం చాలని ఆకాంక్షించారుపాఠశాల వైస్ ప్రిన్సి పల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసి రజిని, విద్యార్థినీ, విద్యార్థులు యోగా కోచ్ రవితేజ పాల్గొన్నారు.



## కళా ఉత్సవ్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన కస్తూర్బా విద్యార్థినిలు

### అభినందించిన కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 1(జనం సాక్షి):** జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో చెన్నారావుపేట కస్తూర్బా విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికైనట్లు కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి సోమవారం తెలిపారు. సోమవారం నిర్వహించినటువంటి జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో కస్తూర్బా విద్యార్థినిలు జానపద నృత్యంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకొని రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. గైడ్ టీచర్ తేజస్విని, విద్యార్థినులు వైష్ణవి, సిరివల్లి, హాసిని, అపర్ణ, అంకిత, సింధు, నందిని, పవిత్ర, యశశ్రీ, ఐశ్వర్యలను పాఠశాల ప్రత్యేక అధికారిని మెట్టుపల్లి జ్యోతి, ఉపాధ్యాయినీలు అభినందించారు.

## జాతీయ అవార్డుకు అందుకున్న రామకృష్ణగౌడ్ అభినందించిన మండల ప్రజలు




**టేకుమట్ల సెప్టెంబర్ 01 జనంసాక్షి**టేకుమట్ల మండలంలోని బూర్నపల్లి గ్రామానికి చెందిన నేరేళ్ళ రామకృష్ణగౌడ్ రాష్ట్రీయ సేవ పురస్కర్ జాతీయ ఆవార్డు 2025 ను హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయంలో ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్పూర్తి అకాడమీలి ఫౌండర్, చైర్మన్ ఆకుల రమేష్, ఇతర ప్రముఖులతో పాటు, రామకృష్ణగౌడ్ తండ్రి నేరేళ్ల చేరాలు గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అన్ని కులాలను ఏకం చేయడంతో పాటు, ఆయన చేసిన వివిద సామాజిక కార్యక్రమాలను గుర్తించడంతో పాటు, నాడు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గ పాల్గోని రాష్ట్ర సాదనలో తనదైన ప్రతిభ కనపర్చడం, నేడు బీఆర్ఎస్ కార్మిక శాఖ తరుపు కార్మికులను ఏకతాటిపైకి తేవడంతో పాటు వారిని చైతన్యం పరచడంతో పాటు, వారి హక్కుల కోసం పోరాడం చేయడాన్నీ గుర్తించి ఉత్తమ జాతీయ ఆవార్డును అందజేసినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. తెలిపారు. మారుమూల గ్రామమైన బూర్నపల్లి గ్రామం నుండి జాతీయ ఆవార్డును అందుకోవడం పట్ల మండల ప్రజలు రామకృష్ణగౌడ్ కు శుభకాంక్షలు తెలిపి అభినందిస్తున్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**శాయంపేట ,సెప్టెంబర్ 1 (జనం సాక్షి)**శాయంపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. బిజెపి మండల అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. అలాంటి మహానేతపై కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ చేసే విమర్శలు, వ్యక్తిగత దూషణలు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య పరిమితులను దాటి, ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయి. దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు మేము సహించము అని మండిపడ్డారు.ప్రధానమంత్రి గౌరవాన్ని కాపాడే దిశగా, కాంగ్రెస్ పార్టీ తప్పుదారి పట్టించే రాజకీయాలను నిలువరించే దిశగా, బీజేపీ ఉద్యమం కొనసాగుతుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాయరాకుల మొగిలి,జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు,మండల ఉపాధ్యక్షులు కోమటి రాజశేఖర్, పోల్ మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి,మండల కార్యదర్శిలు మేకల సుమన్, జొన్నొత్తుల జీవన్ రెడ్డి, భూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి, బాసని నవీన్, ముల్కనూరి వెంకటేష్,గొండ శ్రీనివాస్, నాతి విద్యాసాగర్, పున్నం సాంబయ్య, ఎర్ర తిరుపతిరెడ్డి, కొంగరి సుధాకర్, కన్నెబోయిన రమేష్,రాజోజు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థిని అశ్విని జ్ఞాపకార్థం అన్నదానం

### మొదటి వర్ధంతి సందర్భంగా నివాళులు



**గణపురం భూగోళంసెప్టెంబర్ 1 (జనం సాక్షి):** మోడల్ పాఠశాల పూర్వ విద్యార్థిని కట్కూరి అశ్విని జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ రాధిక దంపతులు సోమవారం మోడల్ పాఠశాలలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్విని చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ విడిది నేని అశోక్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సిరిగినేని బాబురావు, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య, పింగిలి సాధన్ రెడ్డి సుంకరి సుధాకర్ రెడ్డి, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఓరుగంటి కృష్ణ గౌడ్ మోడల్ పాఠశాలప్రిన్సిపల్ తిరుపతి ఓదాకర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## జీరో పెండెన్సీ లక్ష్యంగా సమావేశం



**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** సిఎంపిఎఫ్ సంబంధిత ప్రయాస్ కార్యక్రమం-జీరో పెండెన్సీ లక్ష్యంగా ఏరియా సింగరేణి జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు డిజీఎం పర్సనల్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ 2(రామగుండం) గోవర్ధన్ ప్రత్యేక అతిథులుగా పాల్గొనగా ప్రయాస్ అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సమావేశంలో సింగరేణి ఉద్యోగులకు సంభంధించిన సిఎంపిఎఫ్ నంబర్ అలాట్ మెంట్,పదవి విరమణ పొందిన ఉద్యోగుల క్లయిమ్స్ ను త్వరితగతిన పూర్తి చేయాలని డిజీఎం పర్సనల్ అనిల్ కుమార్ కోరారు. సింగరేణి ఉద్యోగులకు ఎలాంటి జాప్యం లేకుండా (సీఎంపిఎఫ్) కోల్ మైండ్స్ ప్రావిడెంట్ ఫండ్ ను త్వరితగతిన చెల్లించడానికి కృషి చేయనున్నట్లు, సిఎంపిఎఫ్ పెన్షన్ సంబంధించిన లావాదేవీలను సి కేర్స్ పోర్టల్ ద్వారా జరుగుతున్నాయని,బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సిఎంపిఎఫ్ కు సంబంధించిన పెండింగ్ పెన్షన్ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు.మధ్య దళారుల ప్రమేయం లేకుండా సీఎం పీఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చునని సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్2 (రామగుండం) కె గోవర్ధన్ తెలిపారు. అనంతరం ఉద్యోగులకు సంభంధించిన సిఎంపిఎఫ్ సమస్యలపైన సి కేర్స్ పోర్టల్ ద్వారా పరిష్కరించే విధానలను సిఎంపిఎఫ్ అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ కాంతారావు,సంతాన, పాల్ సృజన్, సీఎంపీఎఫ్ కార్యాలయ సిబ్బంది,గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్త దానం చేయండి...
## ప్రాణ దాతలుగా నిలవండి




**దస్తూరాబాద్ సెప్టెంబరు 1 (జనంసాక్షి):** స్వచ్ఛంద రక్త దానం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్థానిక ఎస్సై సాయి కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం స్థానిక రామ్ సేన యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తాన్ని దానం చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ రక్తదానం ద్వారా అనేకమంది ప్రాణాలు కాపాడవచ్చని, ఇది అత్యంత మానవతా కర్తవ్యము అని అన్నారు. యువత ముందుకు రావడం సమాజానికి ఆదర్శమని ప్రశంసించారు. సామాజిక సేవలో భాగంగా ప్రతి ఒక్కరూ సంవత్సరంలో కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పదోన్నతి పత్రాల అందజేత

**కాసిపేట సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** మందమర్రి ఏరియాలోని కాసిపేట ఒకటో గని పై, ఉద్యోగులకు క్యాడర్ పదోన్నతి పత్రాలను గని మేనేజర్ సతీష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఫిట్ కార్యదర్శి, మీనుగు లక్ష్మీనారాయణ, రక్షణ అధికారి నిఖిల్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, సంక్షేమ అధికారి మీర్జా, బన్న లక్ష్మణ్ దాస్ కార్మికులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఉనికి కాపాడుకోవడానికే రాజయ్య పాదయాత్ర

- **కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి**




**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 01 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకోవడానికే మాజీ ఎమ్మెల్యే రాజయ్య పాదయాత్ర చేపట్టారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జులుకుంట్ల శిరీష్ రేడ్డి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూ ర్ నియోజకవర్గంలో డాక్టర్ రాజయ్య నిర్వహిస్తున్న పాదయాత్ర కేవలం టిఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకో వడానికి చేస్తున్న ప్రయత్నమే తప్ప, ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఎప్పుడో మర్చిపోయారని అన్నారు. రాజయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గుర్తురాని కాలువలు, నీళ్లు ఈరోజు గుర్తొస్తున్నాయా నువ్వు ఎమ్మెల్యేగా ఉన్నప్పు డు ఏ రోజైనా కాల్వలని పట్టించుకున్న రోజులు ఉన్నా యా అని ప్రశ్నించారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యే గా గెలిచినప్పటి నుండి కాలువలపై పూర్తి అవగాహనతో ప్రతిఊరికి కూడా నీళ్లు ఇవ్వాలని ఉద్దేశంతో పని చేసు కుంటువెళున్నారని అన్నారు.ఈసందర్భంలో కడియం శ్రీహరికి మంచి పేరు వస్తుందోనని అక్కసుతో చేస్తున్న పాదయాత్ర తప్పితే మరో ఉద్దేశం లేదని అన్నారు. ఒక వైపు అభివృద్ధి జరుగుతుంటే అభినందించాల్సింది పోయి అనవసరమైన మాటలు మాటాడుతున్నారని అన్నారు. 800 కోట్లకు సంబంధించిన వర్కులు వడివ డిగా నడుస్తుంటే కళ్ళుఉన్న కబోదిలాగా మాట్లాడుతు న్నారని, ప్రభుత్వ హాస్పిటల్ పనులు నడుస్తున్నవని, ఒకసారి వచ్చి గమనించాలని, అలాగే ఎంపీడీవో ఆఫీసు కు డిస్మెంటల్ చేసి అక్కడ కూడా ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ సంబంధించిన పనులు అప్పుడే ప్రారంభమైనవి అని, మిగతా పనులు నడుస్తున్నవని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, పోగుల సారంగపాణి, నాగరబోయిన యాదగిరి, రాజేష్ నాయక్, నియోజక వర్గం యూత్ అధ్యక్షుడు విజయ్, సోషల్ మీడియా అధ్యక్షుడు శ్రీకాంత్, మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్,అయిలపాక శ్రీనివాస్,సింగపురం వెంకటయ్య, చింత జగదీష్, మామిండ్ల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవూరి జన్మదిన వేడుకలు



**నడికూడ, సెప్టెంబర్1 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.ఈ కార్యక్రమం లో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజి రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ మలహల్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్ల చిన్ని, మండల మహిళా అధ్యక్షురాలు, మార్కెట్ డైరెక్టర్ భోగం కమల,మండల సమన్య కమిటీ సభ్యులు పర్నెం మల్లారెడ్డి,చాడ తిరుపతిరెడ్డి,పెద్ద బోయిన రవీందర్ యాదవ్, గోల్కొండ సదానందం,పర్నెం తిరుపతిరెడ్డి, కోడెపాక కరుణాకర్,పాడి ప్రతాప్ రెడ్డి,పాడి కల్పనా,బొల్లు బిక్షపతి,గ్రామ ఎస్సి సెల్ ప్రధానకార్యదర్శి జీలా శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి దొగ్గుల వినయ్,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,వివిధ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు,యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యుఐ, మహిళా కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలుచేయాలి : ఉద్యోగ జేఏసీ




**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్01,(జనంసాక్షి):** తెలంగాణ ఉద్యోగ జేఏసీ నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ముందర ధర్నా నిర్వహించారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సి.పి.ఎస్.) ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓ పి ఎస్) ను పునరుద్ధరించాలన్న డిమాండ్‌తో ఈ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.., సి.పి.ఎస్ విధానం ఉద్యోగుల భవిష్యత్తును దెబ్బతీస్తోందని, జీవన భద్రతకు హాని కలిగిస్తోందని పేర్కొన్నారు. వృద్ధాప్యంలో కనీస భరోసా కలిగించే పాత పెన్షన్ విధానమే శాశ్వత పరిష్కారం అని అన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని కోరారు , లేనియెడల ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు వి.ప్రభాకర్, కే.రవికుమార్, పీజీ రెడ్డిలతో పాటు నిర్మల్ జిల్లా ట్రెజరీ ఉద్యోగులు ధాత్రిక రమేష్, మాన్పురి విజయ్ కుమార్, తోట సుజన్, నాంపల్లి శ్రీధర్, ఎం ఏ ఫహీం, మనోహర్, ఎర్ర రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల పాలాభిషేకం



**ఖానాపూర్ సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల లో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు శాసనసభలో ఆమోదం తెలిపిన నేపథ్యం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. సోమవారం పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తదితరుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్ మాట్లాడారు. బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ అమలులోకి తెచ్చిందని అన్నారు. బీసీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉండి స్థానిక సంస్థల ఎన్నికలలో విజయ డంకా మోగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం బనసంచాలు పేల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ తోట సత్యం, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజీద్, పిఎసిఎస్ చైర్మన్ లు ఇప్ప సత్యనారాయణ రెడ్డి, ఆమంద శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అంకం రాజేందర్, రాజుర సత్యం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడార్ల గంగ నరసయ్యలతోపాటు మైనార్టీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు సలీం ఖాన్, పట్టణ శాఖ అధ్యక్షుడు షౌకత్ పాషా, నాయకులు మధిర సత్యనారాయణ, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బైక్ మెకానిక్ భరోసా

- **మెకానిక్ కుటుంబానికి 60 వేల ఆర్థిక సహాయం**



**కొత్తగూడ సెప్టెంబర్ 1 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ఈక సునీల్ ఆగస్టు 8న అకాలమరణం తో అతని కుటుంబానికి రాష్ట్ర, వివిధ జిల్లా మెకానిక్ సంఘాలు ఆర్థిక సహాయం 60 వేల రూపాయలను పోస్ట్ ఆఫీస్ లో సునీల్ పిల్లల పేరుమీద ఫిక్సిడ్ డిపాజిట్ చేసి అతని కుటుంబానికి రాష్ట్ర అధ్యక్షులు బాబు,వర్కింగ్ ప్రెసిడెంట్ జాఫర్ బాయ్, కొత్తగూడ మండల అధ్యక్షులు నామోజు కృష్ణ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తొర్రూరు సామల రాజు గోపి రాయపర్తి ఉబ్బాని కిషోర్ కుమార్ సింగారం కేశవపట్నం సాబీర్ కరీంనగర్ పోలోజు నరేష్ వరంగల్ రబ్బాని వాజీవ్ హుజురాబాద్ జమ్మికుంట బాసిరి సాంబశివరావు రాంపల్లి జయప్రకాష్ కోశాధికా రి అశోక్ అనిల్ సాయి విష్ణు ప్రశాంత్ గంజి శ్రీరామ్ నవీన్ సద్దాం రాకేష్ రాజు శ్రావణ్ గయాజ్ అనిల్ సంతోష్ అశోక్ నరేష్ పాల్గొన్నారు.

# రైతులకు తప్పని యూరియా తిప్పలు

- రేగొండ మండల కేంద్రంలో యూరియా కోసం రైతుల తిప్పలు
- బారులు తీరుతున్న రైతన్నలు
- ఆందోళన చెందవద్దంటున్న అధికారులు



**రేగొండ సెప్టెంబర్ 01(జనంసాక్షి):** రేగొండ మండల వ్యాప్తంగా రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో యూరియా అవసరం పెరిగింది. దీంతో మండల కేంద్రంలో సోమవారం ప్రాథమిక వ్యవసాయ కేంద్రం సొసైటీల వద్ద రైతన్నలు బారులు తీరారు. పరిమితంగానే యూరియా ఇవ్వడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు.ఉమ్మడి రేగొండ, గోరికొత్తపల్లి మండలలో 37 గ్రామాలకు గాను మండల కేంద్రంలో ఒక్కటే సొసైటీ ఉండడంతో మండలంలోని వివిధ గ్రామాల రైతులు సొసైటీ వద్ద యూరియా కోసం బారులు తీరుతున్నారు. గంటల తరబడి వేచిఉన్నా కొందరికే యూరియా బస్తాలు అందడంతో మరికొందరు బస్తాలు దొరకక నిరాశతో వెనుదిరుగుతున్నారు.సోమవారం సొసైటీకి 460 బస్తాలు, డీసీఎంఎస్‌కు 250 బస్తాల యూరియా రావడంతో సమాచారం అందుకున్న రైతులు భారీగా తరలివచ్చి క్యూలైన్‌లో నిలబడ్డారు. తమకు సరిపడా యూరియాను అందించడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు అందరికీ యూరియాను అందిస్తామని చెబుతున్నారు.రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేసి నిలువ ఉంచుకోవద్దని మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి సూచించారు. మండలంలో రైతులందరికి సరిపడా యూరియాను సరఫరా చేయడానికి వ్యవసాయశాఖ సిద్ధంగా ఉందన్నారు. మండలంలో మొత్తం వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేస్తున్న రైతులకు మొదటి విడతగా 700 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం పడుతుందని, సోమవారం వరకు 650 టన్నుల యూరియా మండలంలో రైతులకు పంపిణీ చేశామన్నారు.

# ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**పర్వతగిరి సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలభిషేకం చేస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బీసీ సెల్ నాయకులు, జిల్లా నాయకులు, బీసీలకు 42 % శాతం రిజర్వేషన్ ప్రకటించడంతో మా బీసీ సోదరులు ఎంతో ఆనందంగా ఉన్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ చేయని సాహసం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణనతోపాటు బీసీలకు రిజర్వేషన్ కల్పించే విధంగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కి మా శాసనసభ్యులు కి మండల కాంగ్రెస్ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని శ్రీనివాస్ నాయక్ అన్నారు.ఎలక్షన్ ముందు కామారెడ్డి లో బిసి డిక్లరేషన్ సభలో ఇచ్చిన మాట నిలుపుకునే దిశగా మా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని మా అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ కామారెడ్డి సభలో ఏదైతే వాగ్దానం చేశారో అదేవిధంగా ముఖ్యమంత్రి బీసీలకు కూడా చట్టసభల్లో సమాన హక్కులు ఉండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని బీసీ సోదరులకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అనిల్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారిని గతంలో పాలకులు బీసీలను ఓటర్లుగా మాత్రమే చూశారు తప్ప ఒక నాయకునిగా వారు ఏనాడు చూడలేదని మా ప్రజా ప్రభుత్వంలో బీసీ సోదరులకు అనేక రకాలుగా రాజకీయ పదవులు గాని ఉద్యోగ అవకాశాలు కానీ కల్పించి దిశగా మా ప్రజా ప్రతినిధులు పనిచేస్తుందని జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు బందెల వెంకన్న, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గొడుగు బిక్షపతి, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ దారంపూర్ణ చందర్,ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, 33 గ్రామ పార్టీ అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సభ్యులు ఎండి సర్వర్,సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, ముఖ్య నాయక్, సీనియర్ నాయకులు సునీల్ రావు,సురేందర్ రావు, మాజీ సర్పంచులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,ఈ కార్యక్రమంలో ఎత్తున పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట నిమ్మగూడెం రైతుల ధర్నా



**భూపాలపల్లి సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** దొరలఆధీనంలో ఉన్న భూముల పట్టాలను వెంటనే రద్దు చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం నిమ్మగూడెం రైతులు ధర్నా చేశారు. జయశంకర్ జిల్లా మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామంలో 1956 సంవత్సరంలో రెవెన్యూ, అటవీశాఖ అధికారులు జాయింట్ సర్వే చేసి 900 ఎకరాలు కేటాయించగా గిరిజనులు, హరిజనులు, బలహీన వర్గాల చెందినవారు సాగు చేసుకుంటున్నారు. ఆ కాలంలో సర్వేయర్ జగన్నాధ రావు నిజామాబాదు కు చెందిన అటవీశాఖ అధికారి గ్రామాల్లో ఉన్న ప్రజలకు తెలియజేయకుండా , వారి బంధువుల పేర్ల మీద 600 ఎకరాలు పట్టాలు చేసుకున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న న్యాయం జరగలేదని, అక్రమంగా చేసుకున్న దొరల పట్టాలను రద్దుచేసి సాగులో ఉన్న గిరిజన, హరిజన, బలహీన వర్గాల చెందిన వారికి పట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు కలెక్టరేట్ ముట్టడించడంతో ఉద్రిక్త పరిస్థితిలు ఏర్పడ్డాయి. పోలీసులు అడ్డుకొని రైతులను కలెక్టర్ కు కలిపించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్ సింగ్ నాయక్. పీక కిరణ్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు. ఐ త బాపు ఆదివాసి సంఘీభావ వేదిక ఉమ్మడి జిల్లాల కో కన్వీనర్, హట్కర్ తారాబాయి మాజీ సర్పంచ్. కందెల సమ్మక్క, తడన్ల దాసు, హట్కర్ కిషన్, వాంకుడోత్ రాజారాం, ఆవుల రాజేందర్, జాడి రాజేష్, ఆరిగిళ్ల కవిత, 150 మంది ప్రజలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం అభినందనీయం

- కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండలశాఖ అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ



**మంగపేట సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** విద్య, ఉద్యోగ అవకాశా ల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల కోసం రాహుల్ గాంధీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క 42శాతం బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా సభ్యులందరూ సంపూర్ణ మద్దతు తెలపడం పట్ల హర్షం వ్యక్తపరిచిన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండలశాఖ అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ. సోమవారం ఆదినారాయణ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ తెలంగాణలో నివసిస్తున్న బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థలల్లో పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు అమ లు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క లకు అలాగే మంత్రివర్గానికి, శాసన సభ్యుల ందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కోట గుళ్ళ గణపేశ్వరుడికి కరెన్సీ మాలల అలంకరణ



**గణపురం, సెప్టెంబర్0 1 (జనంసాక్షి):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీభ వాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళ గణపేశ్వరునికి వినాయక చవితి నవరాత్రి పర్వదినాలను పురస్కరించుకొని నూతన కరెన్సీ మాల లతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతి ఏడు వినాయక నవరాత్రులను పురస్కరించుకొని కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కరెన్సీ మాలలతో అలంకరణ చేయడం ఆనవాం ఖతీగా వస్తుంది. గణపతి నవరాత్రులతో పాటు సోమవారం పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి కరెన్సీ మాలలతో అలంకరించిన గణ పేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# మహేందర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**గణపురం, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** గణపురం మండలం అప్పయ్యపల్లి గ్రామానికి చెందిన మారేపల్లి మహేందర్ రెడ్డిని హైదరాబాద్ సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో సోమవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. ఆయన వెంట భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహ రావు, మాజీ ఎంపీ టీసీ మంద అశోక్ రెడ్డి , మాజీ ఉప సర్పంచ్ పల్లెబోయిన సదయ్య యా దవ్ తదితరులు ఉన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన సీసీలు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 1, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో సోమవారం ఐకేపీ సీసీ (కమ్యూనిటీ కోఆర్డినేటర్) లు బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన సామూహిక బదిలీల్లో భాగంగా హెడ్ ఆఫీస్ బ్యాంకు లింకేజీ సీసీగా విధులు నిర్వహిస్తున్న బొమ్మెన సత్యనారాయణ కుశ్నపల్లి క్లస్టర్ సీసీగా, నెన్నెల క్లస్టర్ సీసీగా జంపాల వసంత్, చిత్తపూర్ సీసీగా నరేందుల శ్రీనివాస్, మైలారం క్లస్టర్ సీసీగా దుర్గం గంగరాజు, ఆవడం క్లస్టర్ మండల సమాఖ్య సీసీగా సువర్ణ బాధ్యతలు స్వీకరించారు. ఏపీఎం త్రయం బకెశ్వర్ కు వారి జాయినింగ్ లెటర్ లను అందజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీసీలను మండల సమాఖ్య సభ్యులు, వీవోఏలు, ఐకేపీ సిబ్బంది అభినందించారు.

# నిమజ్జన ఏర్పాట్ల పరిశీలించిన అధికారులు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 1, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో సోమవారం అధికారులు నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. మంచిర్యాల డీసీపీ శ్రీనివాస్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో నిమజ్జన ఘాట్ పోచమ్మ చెరువును పరిశీలించారు. ఈనెల 5న గణపతి నవరాత్రులు ముగిసిన నేపథ్యంలో నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లకు పలు సూచనలు చేశారు. నిమజ్జన ప్రాంతంలో బారికేడ్లు, విద్యుత్ దీపాలు, గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వినాయక చవితి పండగ ఉత్సవం, నిమజ్జన శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో జరగడానికి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వెంట బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ ఇతర అధికారులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవి



**ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులు చదువు, ఆట లపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవి పేర్కొన్నారు.సోమవారం పట్టణంలోని కే ఆర్కే కాలనీ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశ ంలో పాల్గొని .. పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు శృతి కమల్ కిషోర్ తమ కూతురు లక్ష్మి ఆదిత్య జ్ఞాపకార్థం పిల్లలకు ప్లేట్లను అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవి చేతుల మీదుగా పంపిణి చేశారు. అదే విధంగా పాఠశాలకు 2 బెంచీలు కుర్చీలు ఫర్నిచర్ అందచేసిన జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగ్ ను సైతం అభినందించారు. ఈ సందర్బంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ తాను కూడా ప్రభత్వ పాఠశాల లోనే చదివి ఈ స్థాయికి వచ్చానన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. బడి బాట కార్యక్రమం లో ఇంటింటికి వెళ్లి 100మంది విద్యార్థులను బడిలో చేర్పించిన పాఠశాల ఉపాధ్యాయుల అంకితభావాన్ని ప్రసంశించారు.. ఆదే విధంగా తమ సొంత డబ్బులు జమ చేసి పాఠశాల అభివృద్ధి కొరకు తోడ్పాటు అందిస్తున్న ఉపాధ్యాయుల కృషిని ఈ సందర్బం గా అభినందించారు.కాగాపాఠశాల లో నెలకొన్న సమస్యలను ప్రధానోపాధ్యాయుడు నర్రా నవీన్ యాదవ్ అడిషనల్ కలెక్టర్ కు విన్నవించగా…ఈ మేరకు వారు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ మేరకు హామీ ఇచ్చారు.. అనంతరం ఇది వరకు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా పని చేసి ప్రమోషన్ మీద బదిలీ వెళ్లిన షేక్ అలీ ని ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలోఎం ఈ ఓ సోమయ్య ప్రధానోపాధ్యాయులు నర్రా నవీన్ యాదవ్, ఉపాధ్యాయులు షేక్ అలీ ,శ్రీరామ్, నీలమ్మ, సునీత శృతి,శ్రావణి, యాసమీన్, కిరణ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి

- జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ




**ములుగు ప్రతినిధి,సెప్టెంబరు 01(జనంసాక్షి):** రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సోమవారం ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ పోలురాజు మరియు అన్ని భాగస్వామ్య ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దుకై సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఉద్యోగులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ చైర్మన్ పోలురాజు మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా ఉద్యోగుల పాలిట శాపమైన సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలని, ఈ సిపిఎస్ స్కీమ్ లో ఉద్యోగుల ఆర్థిక భద్రత దెబ్బతింటుందని పదవీ విరమణ తర్వాత ఉద్యోగులు దిక్కుతోచని స్థితిలో జీవించాల్సి వస్తుందని, తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే సిపిఎస్ అనే మహమ్మారిని పారద్రోలి, రాజ్యాంగం ఉద్యోగులకు కల్పించిన పాత పెన్షన్ హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఏప్రిల్ నుంచి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యుపిఎస్ విధానం కూడా ఆమోదయోగ్యంగా లేదని, యుపిఎస్ విధానాన్ని ఉద్యోగులంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే పాత పెన్షన్ స్కీంను అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందో, ప్రభుత్వం మాట నిలబెట్టు కోవాలని, సెప్టెంబర్ 2 న ఉద్యోగ సంఘాలతో జరగబోయే చర్చలలో సానుకూల నిర్ణయం తీసుకొని ఓపిఎస్ అమలు చేయడంలో ఒక కమిటీ ద్వారా కాలయాపన లేకుండా విధివిధానాలను రూపొందించి తక్షణమే పునరుద్ధరించాలని ములుగు జిల్లా తరపున ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ అందరూ ముక్తకంఠంతో ఒకటై సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. మాట ఇచ్చిన ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటుందని, అదేవిధంగా ఉద్యోగుల పెండింగ్ సమస్యలైనా అన్ని సమస్యలను సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నిరసన ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జేఏసీ బాధ్యులు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించుటకై ఉద్యోగుల తరపున ప్రభుత్వానికి తెలియజేయడం కొరకు మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ నిరసన ప్రదర్శనలో టిటియు అధ్యక్షులు సర్వర్ అహ్మద్, యుటిఎఫ్ అధ్యక్షులు వాసుదేవా రెడ్డి, డిటిఎఫ్ అధ్యక్షులు ఆదిరెడ్డి, టిఆర్టిఎఫ్ ప్రధాన కార్యదర్శి రాజు నాయక్, సిపిఎస్ అధ్యక్షులు అన్నవరం రవికాంత్, ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యశ్వంత్, టీజీవో అసోసియేషన్ ట్రెజరర్ ప్రకాష్ మరియు టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘ సభ్యులు ముఖ్య లాల్ నాయక్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, నాలుగవ తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు గుగులోతు రమేష్, టీఎన్జీవోస్ బాధ్యులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అన్ని వర్గాల ఉద్యోగులు పెద్ద ఎత్తున ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.

# ఏరియా సింగరేణి గనుల బొగ్గు ఉత్పత్తి 84శాతం




**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** ఏరియా బొగ్గు గనులు ఆగస్టు నెలలో 84శాతం ఉత్పత్తి సాధించాయని ఏరియా సింగరేణి జిఎం శ్రీనివాస్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆగస్టు నెలలో భూగర్భ గనుల బొగ్గు ఉత్పత్తి లక్ష్య 28వేల టన్నులకు గాను లక్ష్య 12వేల టన్నుల ఉత్పత్తి తో 88శాతం,ఉపరితల గనులు 3లక్ష్యల 55వేల టన్నులకు 2లక్ష్యల 92వేల టన్నులతో 82శాతం ఉత్పత్తి సాధించాయన్నారు.ఏరియా ఉపరి తల గనులలో 41శాతం ఓబీ వెలికితీయడం జరిగిందని,రోడ్,రైలు ద్వారా 4లక్ష్యల 21వేల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని తెలిపారు.ఏరియాలో నాలుగు గనులు వంద శాతం ఉత్పత్తి సాధించాయని పేర్కొన్నారు.అధిక వర్షపాతం వల్ల అగస్టు నెలలో ఓసీ గనులలో అనుకున్న దానికంటే ఉత్పత్తి శాతం తగ్గిందన్నారు.అగస్టు 31వ తేది ఆదివారం గద్దెరాగడిలోని ఎంఎన్ఆర్ గార్డెన్లో ముఖ్య అతిథులుగా డిజిఎంఎస్ ఉజ్వల థా,సంస్థ సిఎండీ బలరాం పాల్గొనగా 55వ వార్షిక భద్రత పక్షోత్సవాల బహుమతుల ప్రధానోత్సవం,కంపెనీ స్థాయి త్రైపాక్షిక రక్షణ సమీక్ష సమావేశం నిర్వహించడం జరగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ అనిల్ కుమార్,డీజీఎం ఐఇడి రాజన్న, సీనియర్ పి.కాంతారావు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతను పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు



**పర్వతగిరి, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రం నుండి నెక్కొండ మండల కేంద్రానికి వెళ్లే రహదారి పై పోలుకమ్మ చెరువు చివర మూల తిరిగే ప్రాంతంలో ఇటీవల పౌర సంబంధాల శాఖకు సంబంధించిన బియ్యాన్ని తీసుకెళ్లే డీసీఎం వాహనం ఆర్ అండ్ బి నడిరోడ్డుపై దిగబడి, మరుసటి రోజు మరొక ప్రైవేటు వాహనాన్ని సహాయం చేసుకుని తీసుకెళ్లిన విషయం తెలిసిందే. ఈ రోడ్డుపై నిత్యం వెళ్లే రైతులు ఎవరికీ ప్రమాదం జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఒక కొమ్మను నాటడం వలన ఆమ్మే నేడు ఆర్ అండ్ బి అధికారులను నన్ను తొలగించే దమ్ము ఉందా అని ప్రశ్నిస్తుంది. దీనిపై ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే స్పందించి పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టాలని రైతులు వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆయిల్ ఫామ్ రైతులు ఆందోళన చెందవద్దు

- ఉద్యాన అధికారి స్పందన



**ఖానాపూర్ సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** అకాల వర్షాల వల్ల పంట పూర్తిగా నీట మునిగిన ఆయిల్ ఫామ్ రైతులు ఆందోళన చెందవద్దని ఉద్యాన అధికారి ఎం.స్పందన అన్నారు. సోమవారం భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో నది పరివాహక ప్రాంతాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని బావా పూర్ (కె) గ్రామంలోని ఆయిల్ ఫామ్ క్షేత్రాలకు వెళ్లి రైతులకు భరోసా కల్పించారు. ఆయిల్ ఫామ్ పంటలలో నిలిచిన నీటిని తొలగించాలని తదనంతరం భావిష్టి మందును ఒక లీటర్ నీటిలో రెండు గ్రాములు కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఇలా చేయడం వల్ల పంట ఎక్కువ మొత్తంలో నష్టం వాటిల్లదని రైతుల సూచనలు పాటించి పంటను కాపాడుకోవాలని అన్నారు.

## ఆపదలో అండగా చల్లా ధర్మారెడ్డి

**నడికూడ, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలను సోమవారం రోజున పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. మండలంలోని కంటాత్మకూర్ గ్రామ బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు చింతి రెడ్డి వెంకట్రాంరెడ్డి అనా రోగ్యంతో మరణించగా కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన బందెల కాంత లక్ష్మి, ధర్మారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు దూలం రమేష్ కుటుంబా లను పరామర్శించారు. చౌట్ పర్తి గ్రామానికి చెందిన టిఆర్ ఎస్ నాయకులు వేల్పుల రమేష్ కుమార్తె శృతి అనారో గ్యంతో మరణించగా ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పూలమా లవేసి నివాళులు అర్పించారు. కార్యకర్తల కుటుం బాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ధర్మారెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాలేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలి

- బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జీ బడే నాగజ్యోతి



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 01(జనంసాక్షి) :** రేవంత్ రెడ్డి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అసెంబ్లీ లో కాళేశ్వరం పైన కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతి తెలిపారు. ఈ మేరకు సోమవారం రోజున ములుగు మండల కేంద్రంలో జాతీయ రహదారిపై పార్టీ శ్రేణులతో కలిసి దిష్టిబొమ్మ దగ్ధం తో పాటు ధర్నా రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ, కెసిఆర్ సారథ్యంలో ప్రాణాలకు తెగించి కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్ర అత్యున్నత చట్టం సభ ఆయన తెలంగాణ అసెంబ్లీ లోని నాలుకోట్ల ప్రజల హక్కులను రేవంత్ రెడ్డి కాలరాచాడని ఆమె తెలిపారు.పోరాటాలతో సాధించిన తెలంగాణ గడ్డపై ముఖ్యమంత్రిగా ఉండి ఆంధ్ర ప్రయోజనాల కోసం రేవంత్ ఆరాటపడడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు.తెలంగాణకు వెన్నుపోటు పొడిచి ఏపీకి గోదావరి జలాలను రాసి ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలు అసెంబ్లీ సాక్షిగా బట్టబయలు అయ్యాయని అన్నారు.నిన్న అసెంబ్లీలో జరిగిందంతా తెలంగాణను బలిపెట్టి బనకచర్ల కోసం రేవంత్ ఆడిన బాగోతం తప్ప ఇంకోటి కాదు అని అన్నారు.కాళేశ్వరంపై సిబిఐ విచారణ అనేది ఒక పార్టీ పైన జరుగుతున్న దాడి కాదు మొత్తంగా తెలంగాణను ఏడారిగా మార్చే విద్రోహ చర్య భావిస్తున్నామని అన్నారు, ఒక వైపు రేవంత్ మరోవైపు బాబు ఇంకోవైపు మోడీ ముగ్గురు కలిసి తెలంగాణను శాశ్వతంగా దెబ్బతీసే దుర్మార్గమైన కుట్రలు తెరతీశారని తెలిపారు. పాత బాస్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేందుకు నమ్మి ఓటేసిన తెలంగాణ ప్రజలకు బలి చేసేందుకు సిద్ధమైనరని అన్నారు. తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టును బలి చేసేందుకు బాబు తెరపైకి తెచ్చిన బనకచర్ల తోనే ఈ మొత్తం కుట్రలకు బీజం పడిందని తెలిపారు. ఒకవైపు బనకచర్ల ముప్పుతో పాటు ఇచ్చంపల్లి ని తెరపైకి తెచ్చి మొత్తంగా మేడిగడ్డను ముంచే కూతంత్రం చేస్తున్నారు. తెలంగాణ రైతుకు మరణ శాసనం రాయాలన్నది ముగ్గురు కలిసి ఆడుతున్న పన్నాగమని ఆమె అన్నారు. కాళేశ్వరం కమిషన్ నుంచి సిబిఐ విచారణ దాకా ప్రతి దాని వెనక మోడీ చంద్రబాబు రేవంత్ ఈ ముగ్గురు హస్తం ఉందని ఆమె తెలిపారు. ప్రియాంక గాంధీ సిబిఐ ఈడీలను ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను కూల్చడానికి వారిని వేదించడానికి మోడీకి వాడుకుం టున్నారని నిలదీయలేదా? అప్పుడు సిబిఐ ఇప్పుడు ఒప్పు ఎలా అవుతుందని ఆమె తెలిపారు. న్యాయస్థానాలపై నమ్మకం ఉందని కోర్టులో నిల బడి గోష్ నివేదిక రుచిగా చూపెట్టి బిఆర్ఎస్ ను దెబ్బతీయాలని చూస్తే పార్టీ శ్రేణులే కాదు తెలంగాణ ప్రజలు ఊరుకోరని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పోతన జయంతి వేడుకలు



**పాలకుర్తి, సెప్టెంబర్ 01(జనంసాక్షి):** మండలంలోని బమ్మెరలో పోతన జయంతిని పోతన సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో పోతన విగ్రహానికి పూల మాలలు వేపి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ వేదిక కార్యదర్శి దేవసాని ఉపేందర్, శ్రీరామదాసు భజన మండలి ఆధ్యక్షుడు. సోమ సత్యం మాట్లాడారు. పోతన బమ్మెరలో జన్మించడం గర్వంగా ఉందన్నారు. పోతన రచించిన పద్యాలు ప్రతి ఒక్కరికీ రావాలని సూచించారు. గ్రామంలో చదువుతున్న విద్యార్థి కూడా పోతన పద్యాలను అవలీలగా చదవాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ బొమ్మర గ్రామ శాఖ ఆధ్వర్యంలో, జెడ్పీఉన్నత పాఠశాల విద్యార్థులు పోతనకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేశారు.ఈ కార్య క్రమంలో రాపాక సత్యనారాయణ, నరేష్, రాపోలు గట్టయ్య, జోగు గోపి, బత్తిని సోంమలు, కొంరయ్య. బింగ సురేష్ ఉన్నారు.

# నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు

- చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకున్న ప్రభుత్వం



**మంగపేట సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** సిఐటియు పిలుపు మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్నటువంటి ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగిందని మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు ప్రభావతి, కార్యదర్శి, ప్రధాన కార్యదర్శులు కల్తీ రజిత, కోడెల శోభ తెలిపారు. ఆశా వర్కర్లు పనిచేయడం లేదని పారితోషకాలు తగ్గించాలని వ్యతిరేకమైన విధానాన్ని తక్షణమే వెనక్కు తీసుకోవాలని పారిపోషకాలు తగ్గించకూడదని ప్రతి నెల ఇచ్చినట్టు నెల చివరి లో అకౌంట్లో వేయాలని కేంద్రం పెంచిన పారితోషికాలు యధావిధిగా రాష్ట్రంలో అమలు చేయాలని ఫిక్స్ వేతనం 18 వేలు నిర్ణయించాలని ఆరు నెలల పిఆర్సి బకాయిలు, లెప్రసీ,టీబీ, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఆదివారం, పండగ సెలవులు నిర్ణయించాలని ప్రతిపక్షంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు ఇచ్చిన ప్రధాన హామీలు 50 లక్షల ఇన్సూరెన్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ ప్రమోషన్స్ మట్టి ఖర్చులు తదితర హామీలు అమలుచాలనే ఆశా వర్కర్లు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోటి హైదరాబాద్ లో ఉన్న కమిషనర్ ఆఫీస్ ముందు శాంతియుతంగా తలపెట్టిన ధర్నాను ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశా కార్యకర్తలను అరెస్టు చేశారు అని వారు తెలిపారు.

# గొల్ల కురుమ యాదవ సదస్సు

## విజయవంతం చేయాలి

- 42 శాతం రిజర్వేషన్ల సాధనకై గొల్ల,కురుమ ఏకం కావాలి
- రిజర్వేషన్లకు కోసం ఐక్య పోరాటానికి సిద్ధం కావాలి



**కొత్తగూడ సెప్టెంబర్ 1 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లాలో ఈ నెల 5 న యశోద గార్డెన్ నర్సంపేట బైపాస్ రోడ్డు లో జరిగే గొల్ల,కురుమ సదస్సును విజయవంతం చేయాలని గొల్ల కురుమ యాదవ సదస్సు కరపత్రంను ఆవిష్కరణ చేసిన టీపిసిసి వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్ అనంతరం మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల సాధనకై గొల్ల,కురుమలు ఏకం కావాలి. రిజర్వేషన్లకు కోసం ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కొత్తగూడ మాజీ వైస్ ఎంపీపీ కడబోయిన జంపన్న యాదవ్, యాదవ సంఘం అధ్యక్షుడు ననుబోతుల లింగన్న యాదవ్,కొమ్మానబోయిన వేణు యాదవ్,ఆవుల అశోక్ యాదవ్ తుపాకుల పరశరాములు,నోముల ప్రశాంత్ యాదవ్, దాసరి అశోక్ యాదవ్, అనిల్ యాదవ్‌లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**ప్రతినిధి, సెప్టెంబరు 1 (జనంసాక్షి):** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని చంద్రయ్య పల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాండవుల రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ. చంద్రయ్యపల్లి గ్రామంలో స్థానిక ఎన్నికలకు ముందస్తు ప్రణాళికలు,సమన్వయంలో భాగంగా కాంగ్రెస్ కార్యకర్తలతో పార్టీలోని పలు అంశాలు,ప్రభుత్వం అవలింభిస్తున్న సంక్షేమం కార్యక్రమాలపై ఆయన చర్చించి నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేసారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలందరూ కష్టపడుతూ,అధిక మెజార్టీ అందించే విధంగా అహర్నిశలు కృషి చేయాలన్నారు.ప్రజా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చొరవతో ప్రతి లబ్దిదారుడికి అందేలా చూస్తానని,నిరుపేదల అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యువజన సంఘం నాయకులు డ్యాగం శివాజీ,తొర్రురు రవి,ఆరెల్లి ప్రకాష్, తాళ్ల రవి,కొమ్ముక రవి,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి



పరకాల, సెప్టెంబరు 1 (జనంసాక్షి): విద్యారంగ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సెప్టెంబర్ 2 మంగళవారం రోజున జరిగే కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ పిలుపునిచ్చారు. సోమవారం పరకాల మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న కనీసం విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోవడం విఫలమైందన్నారు. అద్దె భవనంలో ఉంటున్న గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేయలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలన్నారు. పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ సత్తా చాటాలి

**నడికూడ, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ముస్త్యాలపల్లి గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి స్థానికసంస్థల్లో సత్తా చాటాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెల్లాలని కార్యకర్తలతో చర్చించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో మంజూరు చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా, రైతులకి పంట సాగుకు తగినంత యూరియా స్టాక్ అందుబాటులొ ఉంచకుండా అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందుల కి గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మేడిపల్లి శోభన్, సమన్వయ కమిటీ సభ్యులు చందా కుమారస్వామి,తిప్పర్తి సాంబశివ రెడ్డి, పులిగిల్ల మాజీ సర్పంచ్ పాలకుర్తి సదానందం,మండల యూత్ నాయకులు ముస్కె రాము, దోమ పవన్,గ్రామ కమిటీ అధ్యక్షులు మేకమల్ల వెంకటేష్,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యదర్శిలు ,యూత్ నాయకులు, స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులపై కేసు నమోదు

## మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి



**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 01(జనం సాక్షి):** అనుమతి లేకుండా జిల్లా కలెక్ట ర్ కార్యాలయంలోకి వెళ్ళడా నికి ప్రయత్నించి, పోలీస్ విధులకు ఆటంకపరచిన బీజేపీ నాయకులపై కేసు నమోదు చేసినట్లు మహబూ బాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ లో గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడానికి సుమారు 70 మంది బిజెపి నాయకులు, కార్యకర్తలు కలెక్టరేట్ లోపలికి వెళ్లడానికి ప్రయత్నించగా అక్కడే విధులు నిర్వహిస్తున్న మహబూబాబాద్ టౌన్ ఎస్సై అశోక్ మరియు సిబ్బంది ఇంతమంది లోపలికి వెళితే గ్రీవెన్స్ డే కు వచ్చిన వారికి ఇబ్బంది కలుగుతుంది, ఎవరైనా ఐదుగురు ముఖ్యులకు మాత్రమే అనుమతి ఇస్తామని చెపుతున్నా పోలీస్ వారి మాట వినకుండా ప్రభుత్వానికి మరియు పోలీస్ వారికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అందరూ ఒకేసారి లోపలికి వెళ్లడానికి ప్రయత్నించగా అక్కడే విధుల్లో ఉన్న పోలీస్ వారు వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించిన పోలీస్ వారిని తోసుకుంటూ కలెక్టరేట్ కార్యాలయం లోపలికి వెళ్లడానికి ప్రయత్నించి, పోలీస్ వారి విధులకు ఆటంకపరచిన జిల్లా బీజేపీ అధ్యక్షులు, నాయకులు మరియు బిజెపి కార్యకర్తలపై కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

# భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం

## పలు ఇండ్లలోకి చేరిన వరద నీరు



**మంగపేట సెప్టెంబర్ 01 (జనంసాక్షి)**మండలంలోని రాజుపేట, రమణక్కపేట పరిసర ప్రాంతాల్లో ఆదివారం అర్ధరాత్రి నుండి సోమవారం తెల్లవారుజామున వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలు జల మయమయ్యాయి. రమణక్క పేట నుంచి రాజుపేట వరకు ఏటూరునాగారం-భూర్గంపాడు జాతీయ రహదారి పై మోకాళ్ళ లోతు నీళ్ళు రోడ్లపై పారగా రమణక్కపేట అంబేద్కర్ కాలనీ, సీఎస్ఐ స్కూల్ కాలనీ, రాజుపేట ఎస్సీ కాలనీలోకి సమీపంలోని గుట్ట నుండి భారీగా వచ్చిన వరద ప్రవాహం కాలనీలోని ఇళ్లను ముంచెత్తింది. పలు ఇళ్లలోకి వరద నీరు చేరడంతో అర్ధరాత్రి నుండి ఇళ్ల నుంచి బయటకుపోలేని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లలోని విలువైన వస్తువులు, వంట సామాగ్రి తడిసి ముద్దయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా కొంత మంది ఇళ్లలోని వస్తువులు వరదనీటిలో మునిగిపోయాయి అని కన్నీరు మున్నీర య్యారు. ఈవిషయంపై అధికారులు అప్రమత్తమై ఆదుకోవాలని బాధితులు కోరుకుంటున్నారు.

## సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి

**పాలకుర్తి, సెప్టెంబరు01 (జనంసాక్షి)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నాయకులు కోరారు. సోమవారం మండలంలోని పాలకుర్తి, గూడూరు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సీపీఎం జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకుడు చుంచు విజేందర్తో కలిసి మండల కార్యదర్శి మాచెర్ల సారయ్య మాట్లాడుతూ జనగాం ప్రాంతంలోని అన్ని గ్రామాల్లో సాయుధ పోరాట యోధులు వీరమరణం పొందారని గుర్తు చేశారు. నిజాం, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధులను స్మరించుకునేందుకు ఈ నెల 1 నుంచి 17 వరకు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏదునూరి మదార్, సోమ సత్యం, ఇంద్రారెడ్డి, గడ్డి సమ్మయ్య, భాస్కర్, పణికర రాజు ఉన్నారు.



# దరఖాస్తుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 1(జనంసాక్షి)**వివిధ ప్రజా సమస్యలపై వచ్చే ప్రజల దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అధికారులను కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , డిఆర్వో విజయలక్ష్మి గార్లతో పాటు పాల్గొని ప్రజల నుంచి వినతులు లు స్వీకరించడమైనది. ఈ ప్రజావాణి కి 120 దరఖాస్తులు రాగా వాటిని వివిధ శాఖల అధికారులకు పంపించారు. అధిక సమస్యలపై వచ్చిన దరఖాస్తులు రెవెన్యూ 58, మున్సిపాలిటీకి చెందినవి 29 వచ్చాయి. మిగతా శాఖలకు 33 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో మరియు డిఆర్డిఏ ఇంచార్జ్ పిడి రాంరెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు, సంక్షేమ శాఖ హాస్టల్ ఆర్సివో అపర్ణ, సంక్షేమ శాఖ అధికారి రాజమణి మరియు సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## మాజీ ఎంపీ వెంకటేష్ నేత



**సెప్టెంబర్ 1(జనంసాక్షి )**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని, ఎన్టీఆర్ నగర్ నీట మునిగిన ఇండ్ల వరద బాధితులకు నష్టం పరిహారం మరియు వరదతో పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నాయకులు, మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత ,బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొన్నారు. ముందుగా మంచిర్యాల ఐబీ చౌరస్తా నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాద యాత్రగా వెళ్ళిన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వరద బాధితులతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మరియు వరద బాధితులకు నష్ట పరిహారం అందించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి లేదా ప్రజలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. వరదలతో ఎన్టీఆర్ నగర్ ప్రజలు మరియు రైతులు నష్టపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం బాధితులను ఆదుకోలేదు. ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పి కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముల్కల్ల మల్ల రెడ్డి, కొయ్యల ఎమాజీ, దుర్గం అశోక్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎలగందుల కృష్ణ మూర్తి, జోగుల శ్రీదేవి, గాజుల ముఖేష్ గౌడ్, సురేఖ, వైద్య శ్రీధర్, అమిరిశెట్టి రాజ్ కుమార్, కుర్రె చక్రి, గోలి రాము మరియు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే అప్పుడే మంచిగ ఉండే కార్యక్రమం లక్ష్యం



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 01(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభు త్వం వైఫల్యాలను ఎండ గట్టడమే బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన అప్పుడే మంచిగ ఉండే కార్యక్రమం లక్ష్యమని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. రామకృష్ణాపూర్ పట్ట ణంలోని రాజీవ్ చౌక్ లో అప్పు డే మంచిగ ఉండే కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇరవై నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ ద్వారా ఆడబిడ్డలకు ఇస్తామన్న తులం బంగారం, పేద మహిళలకు 2500 రూపాయల పెన్షన్లు, కేసీఆర్ కిట్టు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగ భృతి, రైతు బంధు, ఇలా ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. అప్పుడే మంచిగ ఉండే కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షేమ పథకాలు అందని వారి నుండి ఫిర్యాదులు స్వీకరించి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరుగుతు ందని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డా. రాజరమేష్, పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, రామిడి కుమార్, అలుగుల సత్తయ్య, మల్లయ్య, ఓదెలు, మహేష్, అనిల్ రావు, సదానందం, లక్ష్మీకాంత్, చంద్రకిరణ్, శివ, కుమార్, సురేష్ పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నూతన కమిటి ఎన్నిక

**మహాముత్తారం సెప్టెంబర్01 (జనం సాక్షి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర డాకు నాయక్ ఆద్వర్యంలో సోమవారం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారుగా అజ్మీర డాకునాయక్, అధ్యక్షులుగా గోక సదానందం, ప్రధాన కార్యదర్శిగా రొడ్డ సురేష్, ఉపాధ్యక్షులుగా తోట కృష్ణ, గంధం రాజేష్, కార్యదర్శిగా చిడెం రవీందర్, కోశాధికారిగా పంతకాని సూర్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గోక సదానందం మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల నివేషన స్థలాలతో పాటు ఇండ్ల మంజూరి కోసం పాటుపడతానని అన్నారు. తనపై నమ్మకంతో ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు చరిత్రాత్మకం



**పాలకుర్తి, సెప్టెంబర్ 01 (జనంసాక్షి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా అసెంబ్లీలో బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించడం చరిత్రాత్మకమని, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గీరగాని కుమారస్వామి, చాకలి ఐలమ్మ మార్కెట్ చైర్పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గిరగాని కుమార్ స్వామి మాట్లాడుతూ ఈ బిల్లుల ఆమోదానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి,మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు,బిల్లుకు మద్దతు తెలిపినా నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. జనాభా వాటా ప్రకారం %దీజ% లకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించాలన్న రాహుల్ గాంధీ ఆశయాలన నెరవేర్చే క్రమంలో మంచి పరిణామం జరిగిందని,తెలంగాణ స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా బీసీలకు రిజర్వేషన్లు అమలయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో బలహీనవర్గాలను పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం అణగదొక్కారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలగం కుమార్, గద్దం యాక సోమయ్య. కారు పోతుల శ్రీనివాస్. వీరమనేని యాకాంత రావు. కమ్మగాని నాగన్న. ఆదినారాయణ. ఐలేష్ యాదవ్. లావుడియా గాదపాక ఎల్లయ్య. బత్తిని సురేష్. పెనుగొండ రమేష్. ఎండి సలీం. గిలకత్తుల సుధాకర్. సోమ శ్రీకాంత్. నారగాని ఎల్లయ్య. మంగ శోభన్ బాబు. నిరటి చంద్రయ్య. వాసూరి శ్రీనివాస్ కమ్ బానోతు రవీందర్. కూనూరు కృష్ణమూర్తి బత్తిని అశోక్ మజ్జిగ శ్రీశైలం మజ్జిగ కొమురయ్య లావుడియా శ్రీను పోగు ఆంజనేయులు. వివిధ గ్రామ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై బిఆర్ఎస్ అసత్యపు ఆరోపణలు తగవు

### యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్



**మంగపేట సెప్టెంబర్ 01 (జనంసాక్షి)**రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలనే ఉద్దేశం తోనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు యూరియా కొడతపై తప్పుడు ప్రచారాలు చేస్తుందని యూత్ కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ అన్నారు. సోమవారం నరేందర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల నుంచి లభిస్తున్న మద్దతును చూసి ఓర్చుకోలేక స్థానిక ఎన్నికల్లో దొంగ దెబ్బ తీయాలనే ఉద్దేశంతోనే బూటకపు ఆరోపణలు చేయిస్తుందని నరేందర్ ఆరోపించాడు. రాష్ట్ర రాజధానిలో బిఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల కుంభకోణాన్ని అలాగే దేశంలో మోడీ సర్కార్ చేసిన ఓటు చోరీని ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ పార్టీపై జీర్ణించుకోక బిఆర్ఎస్ అసత్యపు ఆరోపణలతో ఎదురుదాడి చేయాలని చూస్తుందన్నారు. యూరియా కొరత అంటూ పక్కదారి పట్టిస్తున్న విషయం ప్రజలకు తెలుసునని జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ ఓటుతో రైతులు రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా నరేందర్ హెచ్చరించారు.

## బిజెపి మండల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతి



**మహదేవపూర్:సెప్టెంబర్ 1 (జనం సాక్షి):** మహదేవపూర్ మండల బిజెపి పార్టీ మండల శాఖఅ ధ్యక్షులు రాంశెట్టి మనోజ్ ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండలానికి సంబంధించిన పలుసమష్యాల పై మహాదేవపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ బి జగన్ మోహన్ కు సోమవారం రోజున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ. మహాదేవపూర్ మండల ప్రభుత్వ సామజిక హాస్పిటల్ ను 30పడకల నుండి 50పడకలకు పెంచాలి,అన్నారం బ్యాక్ వాటర్ చేనులలోకి రావడంతో పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ప్రతి సంవత్సరం అన్నారం బారేజ్ బ్యాక్ వాటర్ తో పంట చేన్లో మునిగి అట నష్టం జరుగుతుందని ఇలాంటి పరిస్థితి రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని మహాదేవపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని యూరియా కొరత లేకుండా రైతులకు వెంటనే యూరియా నిలువలను అందుబాటులో ఉంచాలనికొలు రైతుకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం తమ మాట నిలబెట్టుకోవాలి రాష్ట్రంలోని ప్రతి మహిళకు నెలకి 2500రూపాయలమహాలక్ష్మి పథకం వెంటనే అమలు చేయాలి.వికలాంగులకు 6000మరియు వృద్యాప్త, ఒంటరి మహిళలకు 4000రూపాయలు ఫించన్ వెంటనే అమలు చెయ్యాలి, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కేవలం మండలంలోని ఒక పైలట్ గ్రామమే కాకుండా అన్ని గ్రామాల్లో ఈ పథకం అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మా డిమాండ్లను నెరవేర్చాలని కోరడం జరిగింది, ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల శ్రీధర్, మాజీ మండల అధ్యక్షులు, సిరిపురం శ్రీమన్నారాయణ,ఉపాధ్యక్షులు అంకరి రాజేందర్, మండల కార్యదర్శులు:గుజ్జుల శంకర్, లింగంపల్లి వంశిధర్ రావు, బల్ల శ్రావణ్ కుమార్,కోశాధికారి ఉదారి పూర్ణచందర్,కార్యదర్శి బంధుగుల సంతోష్,కిసానమోర్చా మండల అధ్యక్షులు ఓడేటి బాల్ రెడ్డి,మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, దాడిగేలా వెంకటేష్, ఆడప లక్ష్మీనారాయణ, కొక్కు రాకేష్, నేన్నాల రాకేష్, హరీష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు

### వాగు దాటే ప్రయత్నం చేయొద్దు ఎస్ఐ రాజకుమార్




కొత్తగూడ సెప్టెంబర్ 1 జనంసాక్షి: మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రానికి సమీపంలోని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని చేపల వేటకు ఎవరు వెళ్లొద్దని హెచ్చరించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు వంకలను వాహనదారులు ఎవరూ వాగులు దాటే ప్రయత్నం చేయొద్దని అన్నారు.వాగుల వద్ద పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై రాజ్ కుమార్ కోరారు.

## పాలకుర్తిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి

### కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన బిజెపి శ్రేణులు



**పాలకుర్తి, సెప్టెంబర్ 01 (జనంసాక్షి)** పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని, బిజెపి ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు మారం రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్ తో కలి సి సోమవారం జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ ఈ విషయంపై సానుకూలంగా స్పం దించారన్నారు. పాలకుర్తిలో అధికారులతో మాట్లాడి స్థలాన్ని సేకరించి ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తానని,ప్రభుత్వ స్థలం ఎక్కడుందో తమ దృష్టికి తీసుకురావాలని కోరారు అన్నారు. స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ స్కూల్ సాధించే వరకు వదిలే ప్రసక్తే లేదన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు కోసం ఎలాంటి ఉద్యమానికైన సిద్ధంగా ఉన్నామని అన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన అక్కెనపల్లి బాలరాజు



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 01 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ గ్రామం నందు ఇటీవల అక్కినపల్లి మల్లయ్య మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ చైర్మన్ అక్కేనపల్లి బాలరాజు సోమవారం మల్లయ్య ఇంటిని సందర్శించి, మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.అదేవిధంగా గ్రామానికిచెందిన మారపాక వెంకటమ్మ ఇటీవల మృతి చెందగా, విషయం తెలుసు కున్నబిఆర్ఎస్ పార్టీ జిల్లానాయకుడు,మాజీ మార్కెట్ చైర్మన్ అక్కేనపల్లి బాలరాజు గ్రామంలోని వెంకటమ్మ ఇంటిని సందర్శించి, వెంకటమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబా న్ని పరామర్శించి, కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అక్కెన పల్లి భిక్షపతి, మరపాక మనోహర్, మండల యూత్ నాయకుడు గుగులోత్ సమ్మన్న, మేకల మల్లేష్, పిడు గు రవి యాదవ్,దాసరి యాదగిరి యాదవ్, లారా యాదవ్,మరపాక ప్రభాకర్,మరపాక నాగరాజు, గుగు లోత్ నరసింహ,మరపాక అశోక్, మర పాక బాబు, భూక్యా సాంబరాజు,ముక్కుముల రాజు, ఆంజనేయు లు,మరపాక చంద్రమౌళి, మరపాక రామచంద్రు, ప్రభు దాస్, మరపాక శ్రీధర్ అందుబాటులోఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణు లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వరద సహాయక చర్యల పై కలెక్టర్ ఎస్పీ లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్



**భూపాలపల్లి, సెప్టెంబర్ 1 (జనం సాక్షి):**భారీ వర్షాలు, వరద సహాయక చర్యలపై సోమవారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పి లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్. హాజరైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు వివిధ విభాగాల ఉన్నతాధికారులు. వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే.

# జాతీయ అవార్డు అందుకున్న యుగేందర్



**చిట్యాల సెప్టెంబర్ 1(జనంసాక్షి)** మండల కేంద్రానికి చెందిన జన్నే యుగేందర్ భారతీయ స్ఫూర్తి సేవ రత్న నేషనల్ అవార్డును ఆకుల రమేష్ ,సినిమా రంగానికి చెందిన జనార్దన్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ మేరకు సోమవారం తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదులో జరిగిన జాతీయ సమావేశంలో ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ అవార్డును కల్చర్ అండ్ రీసర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్ చైర్మన్ ఆకుల రమేష్, సినిమా రంగానికి చెందిన సీనియర్ హాస్య నటుడు జనార్దన్ రావు చేతుల మీదుగా భారతీయ స్ఫూర్తి సేవ రత్న నేషనల్ అవార్డును జన్నె యుగేందర్ కు అందజేశారు. కరోనా సమయంలో స్వచ్ఛందంగా యుగేందర్ కళాబృందం ద్వారా కరోనా పైన అవగాహన కల్పించారు. అంటారానితనం, కుటుంబ నియంత్రణ, విద్య, వైద్యం, సేంద్రియ వ్యవసాయం, నిరక్షరాస్యత, ఆడపిల్లల పైన వివక్ష, బృహనాత్యలు, ఆశ, ఎయిడ్స్ మొదలగు అంశాల మీద పాటలు, నాటకాల ద్వారా ప్రజలను చైతన్యపరిచే కళాజాత కార్యక్రమాలు చేయడం జరిగింది. రాష్ట్ర సాధనలో తనదైన ప్రతిభ కనపర్చడం గుర్తించి భారతీయ స్ఫూర్తి సేవారత్న నేషనల్ అవార్డును ప్రధానం చేయడం జరిగిందన్నారు .చిట్యాల మండలం నుండి జాతీయస్థాయి అవార్డును తీసుకోవడం పట్ల మండల ప్రజలు జన్నె యుగేందర్ ను అభినందిస్తున్నారు.

# బీసీలనులను అవమానించిన బిఆర్ఎస్ నేతలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 1(జనం సాక్షి):** బీసీలను బిఆర్ఎస్ నేతలు అవమాన పరిచారని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ అన్నారు. సోమ వారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై పీసీ ఘోష్ కమీషన్ నివేదిక లేవనెత్తిన అంశాల పైన సభలో సమాధానం చెప్పకుండా పారిపోయి తప్పుదోవ పట్టించడం ప్రతిపక్ష పార్టీ పిరికి చర్య అన్నారు.నాడు కాళేశ్వరాన్ని నేను కట్టాను అని చెప్పుకున్న కేసిఆర్ ఇవాళ సభకు హాజరుకాకుండా ప్రజలకు సమాధానం చెప్పకుండా పారిపోవడం ప్రజా తీర్పు ని అవమానపరచడం కాదా అని ప్రశ్నించారు.సోనియా గాంధీ 4 కోట్ల మంది ప్రజల భవిష్యత్తు కోసం తెలంగాణను ఇచ్చి దశాబ్దాల కలను నెరవేర్చారన్నారు.తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర భవిష్యత్తే ప్రాధాన్యత అని ఆయన తెలిపారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రకటిస్తే కేసీఆర్ మద్దతు ఇవ్వడానికి కూడా సభకు రాకుండా బీసీలను అవమానించారని ఆయన విమర్శించారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 1(జనం సాక్షి ):-** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో చేపల వేటకు వెళ్లి వరద లో చిక్కుకొని మృతి చెందిన ఘటన బెస్తగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై కె తిరుపతి రావు తెలిపిన వివరాల ప్రకారం బెస్త గూడెం గ్రామానికి చెందిన అట్టం నరసింహా రావు (42) వృత్తి కూలి, కులం ఎస్టీ కోయ, కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం చేపలు పట్టేందుకు వెళ్లి వరద లో చిక్కుకొని ప్రమాద వశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడం తో అను మానం వచ్చి సోమవారం ఉదయం వెళ్లి బెస్తగూడెం గ్రామ సమీపంలో ఉన్న వాగు వద్ద వెళ్లి వెతకగా మృత దేహం లభ్యమైనట్లు తెలిపారు. మృతుడి భార్య అయినా అట్టం రాధ ఇచ్చి న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై కె తిరుపతి రావు తెలిపారు.

# వికలాంగుల పెన్షన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయాలి

## ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ శ్యాంబాబు మాదిగ



చిట్యాల సెప్టెంబర్ 1 (జనంసాక్షి) ఈనెల 9న చలో హైదరాబాద్ వికలాంగుల పెన్షన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పి జిల్లా ఇంచార్జ్ మడిపల్లి శ్యాంబాబు మాదిగ అన్నారు .సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొడ్డే శంకర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్, ఎంఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ హాజరయ్యారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన వారికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని తెలిపారు. వికలాంగుల పెన్షన్ రూ 4000 నుండి 6000కు, వృద్ధులు, వితంతువులు, బీడి ,చేనేత, కల్లుగీత కార్మికుల పెన్షన్ రూ 2000 నుండి 4 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. డిమాండ్స్ సాధనకై ఈ నెల 9న హైదరాబాద్ లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పేరేడ్ గ్రౌండ్లో లక్షలాది మందితో జరగనున్న మహాగర్జన విజయవంతానికై వికలాంగులు, వృద్ధులు ,వితంతువులు, చేయుత పెన్షన్ దారులు అందరూ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదేలు మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు చింత నిప్పుల బన్నీ, మున్నూరు కాపు, వృద్ధుల మండల అధ్యక్షులు పోలంరెడ్డి రాములు, వీరయ్య గౌడ్ ,సాద యాదగిరి, బుర్ర వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే రేవూరి జన్మదిన వేడుకలు

## పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అన్నదానం



**పరకాల, సెప్టెంబర్ 1 (జనం సాక్షి):**పరకాల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, జననేత శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం రోజున పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక కుంకుమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బస్ స్టాండ్ కూడలి లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బస్టాండ్ కూడలి, స్థానిక జ్యోతి వికలాంగుల ఆశ్రమము, అనాథ ఆశ్రమంలో , ప్రభుత్వ దావఖానాలో 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సేవాద జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ చిన్నాల గోనద్ ఎండి రంజాన్ అలీ ఒంటేరు రామ్మూర్తి సారయ్య మాజీ కౌన్సిలర్లు నల్లల అనిల్, పసుల రమేష్, బండి సదానందం, పంచగిరి జయమ్మ, రాజు, సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి, మెరుగు శ్రీశైలం, ఈర్ల చిన్ని పట్టణ కమిటీ సభ్యులు పోరండ్ల వేణు,పబ్బా శ్రీనివాస్, ఒంటేరు శ్రవణ్, దార్నవెంకటస్వామి, పసుల విజయమాజీజెడ్పిటిసి వాడికల్పన దేవి ప్రతాప్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్స్ ,ఆయాలు సమయపాలన పాటించాలి.సూపర్వైజర్ జయప్రద



**చిట్యాల సెప్టెంబర్ 1 (జనంసాక్షి)** అంగన్వాడీ టీచర్స్, ఆయలు తొమ్మిది గంటలనుండి నాలుగు గంటల వరకు సమయపాలన పాటించాలని అంగన్వాడీ సూపర్వైజర్ జయప్రద అన్నారు. సోమవారం చిట్యాల ,నైన్ పాక సెక్టార్ సమావేశాన్ని మండల కేంద్రంలోని రైతు వేదికలో సూపర్వైజర్ జయప్రద సెక్టార్ మీటింగ్ నిర్వహించి పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పిల్లల నమోదు, హాజరు శాతం పెంచాలని తెలిపారు. పిల్లలందరికీ తెలుగు, ఇంగ్లీష్ బోధన నర్సరీ, యూకేజీ ,ఎల్కేజీ కి సంబంధించిన అక్షరాలు, పదాలు వర్క్ బుక్ ఉపయోగించి నేర్పించాలి. రుచికరమైన భోజనమును అందించాలి. ప్రతినెల పిల్లల బరువు, ఎత్తు చూసి లోప పోషణను గుర్తించి ఆరోగ్య పరీక్షలు చేయించాలి. నెలకు ఒకసారి తల్లుల సమావేశం ఏర్పాటు చేసి బాల్య వివాహాలు, దత్తత, అనాథ, బాలబాలికలను గుర్తించడం, గృహహింస చట్టం ,ప్రభుత్వ హాస్పిటల్ డెలివరీ గురించి అవగాహన కల్పించాలని సూపర్వైజర్ జయప్రద సూచించారు.

# నివాస గృహములు ఇప్పించండి

## కలెక్టర్‌కి జర్నలిస్టుల వినతి

**సెప్టెంబర్ 1 (జనంసాక్షి)**ప్రజా సమస్యల పరిష్కారంలో నిస్వార్థంగా సమాజ హితం కోరుతూ ఫోర్త్ ఎస్టేట్ గా పని చేస్తున్న జర్నలిస్టులు కనీసం అవసరాలైన నివాసవసతి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఎందరో సమస్యలు పరిష్కరించిన జర్నలిస్టులకు తమ సమస్యల పరిష్కారంలో అధికారులు, రాజకీయ నేతలు చొరవ చూపించాలని మరిపెడ ప్రెస్ క్లబ్ బాద్యులు విజ్ఞప్తి చేశారుమహబూబాబాద్ కలెక్టరేట్లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జర్నలిస్టులకు నివాస వసతి కల్పించాని కోరుతూ జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టు పో జర్నలిస్టుల ఇండ్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మూడు శ్రీకుమార్ నాయక్, మహేందర్, ఉపాధ్యక్షులు గండి నాగరాజు, తప్పెట్ల సురేష్, మరియు ప్రెస్ క్లబ్ బాద్యులు రేఖ అశోక్ , బోడ శ్రీను నాయక్ ,ఉప్పల రమేష్, భాషిపంగు వెంకన్న ,భాషిపంగు సోమన్న,షేక్ యాకుబ్ పాష , అలువాల ఉమేష్ చంద్ర, మూడు విజయ్ కుమార్, ఇస్లావత్ హేమా నాయక్ పాల్గొన్నారు



# నేడు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 1(జనం సాక్షి):** నేడు మంగళవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న కోరారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిల పిలుపుమేరకుకాళేశ్వరం పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా నేడు మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ధర్నా, రాస్తారోకో, నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బిఆర్ఎస్ మండల పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అర లీటర్ నానో యూరియా బస్తా యూరియా తో సమానం

- నానో యూరియా వాడండి అధిక దిగుబడి పొందండి
- మండల వ్యవసాయ అధికారి రవినాథ్
- యాచారం రైతు వేదిక లో రైతులకు అవగాహనా కార్యక్రమం



**యాచారం, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** లిక్విడ్ రూపంలో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉండడంతోపాటు పైగా దీని రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉంటుందని తద్వారా రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుందని వ్యవసాయ అధికారులు అన్నారు. సోమవారం రైతు వేదిక వద్ద నానో యూరియా, నానో డీఏపీ వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నానో యూరియాతో గుళికలు యూరియాకు చెక్ పెట్టవచ్చని అన్ని పంటలకు వాడొచ్చని అన్నారు. అర లీటరు నానో యూరియా బస్తా యూరియాతో సమానమని పంటలలో ఎనిమిది శాతం అధిక దిగుబడులను ఇచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. పంట వేసిన అనంతరం పిలకలు వచ్చే దశ నుంచి నానో యూరియా పిచికారి చేయాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారని తెలిపారు. పంటలకు నానో యూరియా పిచికారి చేయడం వల్ల నత్రజని నేరుగా మొక్కలకు చేరుతుందని ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాక ఎనిమిది శాతం వరకు దిగుబడులని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయని అన్నారు. ఈ క్రమంలో రైతులు నానో యూరియా, నానో డీఏపీని వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాక్స్ చేర్మెన్ రాజేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారాడు

- రేవంత్ రెడ్డి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాడు
- బిఆర్ఎస్ భవన్ లో పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 1 (జనంసాక్షి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలు బొమ్మగా మారాడని, కేంద్ర ప్రభుత్వంతో కలిసి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బులాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ఆరోపించారు. సోమవారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి తమ సభ్యుల పట్ల వ్యవహరించిన తీరును వ్యతిరేకిస్తూ మాజీమంత్రి ,ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ చైర్మన్లు బాలమల్లు, మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ల తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద మాట్లాడుతూ తమ సభ్యుడు గంగుల కమలాకర్ ను ఉద్దేశించి మా వైపు రండి, పార్టీ మారండి అనే విధంగా మాట్లాడడం ఇంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణలో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. నన్ను నమ్మండి మా వైపు రండి అని పదేపదే మాట్లాడని చూస్తుంటే చట్టాలపై అతనికున్న గౌరవం అర్థమవుతుందన్నారు. ఢిల్లీలో వారి నాయకుడు రాహుల్ గాంధీ సిబిఐ, ఈ డి సంస్థలు బిజెపి జేబు సంస్థలని వ్యాఖ్యానిస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసును సిబిఐ కి అప్పగించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఆదాని అంబానీలు దేశాన్ని దోచుకుంటున్నారని బిజెపి కు తొత్తులుగా ఉన్నారని రాహుల్ గాంధీ విమర్శిస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వారితోనే అంటగాగుతున్నాడు అన్నారు. ప్రతి అంశంలో బిజెపి నాటకంలో రేవంత్ రెడ్డి పాత్ర పోషిస్తున్నారన్నారు. ఫిరాయింపులను ప్రోత్సహించే విధంగా నిన్న అసెంబ్లీలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీకి చీకటి రోజుగా ఆయన అభివర్ణించారు. ముఖ్యమంత్రి పదవికి మచ్చ తెచ్చే విధంగా ఆయన మాటలు ఉన్నాయన్నారు. 125 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వ్యక్తిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి తమ విధానాలను మార్చుకోకపోతే రానున్న రోజులలో న్యాయస్థానాల వేదికలపై గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# శరీర దారుణ్యానికి క్రీడలు ఎంతో అవసరం

- టిపియుఎస్ రాష్ట్ర అధ్యక్షులు అజయ్ కార్తీక్
- క్రీడలలో సుజాత పాఠశాల విద్యార్థులు ప్రతిభ



**మొయినాబాద్ సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** శరీర దారుణ్యానికి క్రీడలు ఎంత దోహదపడతాయని రాష్ట్ర అధ్యక్షులు అజయ్ కార్తీక్ అన్నారు.. టిపి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేవిఆర్ గ్రౌండ్ లో జరిగిన క్రికెట్ టోర్న మెంట్ సీజన్ 6 లో సుజాత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభను కనబం ాచడం రాష్ట్ర అధ్యక్షులు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా సోమవారం సుజాత పాఠశాలలో చైర్మన్ అరుణ సింగ్, జయ ప్రకాష్ సింగ్, డైరెక్టర్లు త్రిష సింగ్, ఉదయ్ సింగ్, ప్రిన్సిపాల్ ఎస్ కె వీణ, వైస్ ప్రిన్సిపల్ కె. జియా ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు. సుజాత పాఠశాల అండర్ 16 విభాగంలో ప్రథమ స్థానం అండర్వోటి విభాగంలో ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం అభినందించారు. ఈ క్రీడల్లో 10 పాఠశాలల నుండి సుజాత పాఠశాల ప్రతిభ కనబరచడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్రికెట్ సతీష్ అసిస్టెంట్ కోచ్ హర్ష మాట్లాడుతూ ..విద్యార్థుల ప్రతిభ పాఠకుశాలకు గుర్తింపు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజా దివాస్‌లో వచ్చిన ఫిర్యాదులను తక్షణ పరిష్కరించాలి



**భూపాలపల్లి, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఐపీఎస్ ప్రజలతో సమావేశమై, వారు వినిపించిన సమస్యలు, ఫిర్యాదులను శ్రద్ధగా ఆరా తీశారు. ఎస్పీ ప్రజల అభ్యర్థనలు, ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు తక్షణమే పంపిస్తూ, త్వరితగతిన పరిష్కారం చేయాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా పరిగణించి, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదివాస్ ప్రధాన లక్ష్యమని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలను తీర్చేందుకు ముందుంటా

## మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్ రెడ్డి



**చేవెళ్ల, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** ప్రజా అవసరాలను తీర్చేందుకు ముందుంటానని పామెన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పామెన వార్డులో పామెన గేట్ నుండి పామెన వరకు గల రోడ్డు గుంతల మయమయింది. ఈ రోడ్డు వలన ప్రయాణికులకు రాక పోకలకు ఇబ్బంది గా మారింది. ఇట్టి విషయాన్నీ గమనించిన పామెన మాజీ సర్పంచ్ దవల్ గారి గోపాల్ రెడ్డి తన సొంత నిధులతో మట్టి పోయించి గుంతలను మున్సిపాలిటీ సిబ్బంది తో పుడిపించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్ కుమార్, బాబు, గ్రామస్తులు ఉన్నారు.

# కుటుంబ కలహాలతో ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**తలకొండపల్లి సెప్టెంబర్ 01(జనంసాక్షి):** తలకొండపల్లి మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన కావలి కృష్ణయ్య(35) అనే వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. .తలకొండపల్లి ఎస్సై ఎ.శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకార ం..అంతారం గ్రామానికి చెందిన మృతుడు కావలి కృష్ణయ్య,కు గత 12 సంవత్సరాల క్రితం విజయతో వివాహం జరిగిందని,వీరికి ఒక బాబు ఉన్నట్లు తెలిపారు.కుటుంబ కలహాలతో తరచూ భార్యాభర్తలు గొడవపడేవారని,గ్రామ పెద్దల సమక్షంలో చాలాసార్లు సర్దు చెప్పిన అతనిలో మార్పు రాలేదని,రోజువారీగా సోమవారం ఉదయం భార్యాభర్తల ఇరువురి మధ్య మరోసారి గొడవ జరిగిందని తెలిపారు. అనంతరం భార్య విజయ కూలి పనుల నిమిత్తం వ్యవసాయ పనులకు బయటకు వెళ్లడం తో,ఇంట్లో ఒంటరిగా ఉన్న కృష్ణయ్య జీవితంపై మనస్థాపం చెంది ఇంటి పైకప్పు గొట్టానికి ఉరి వేసుకుని మృతి చెందారు.మృతుడి అన్న కావలి మల్లేష్ ఫిర్యాదు మేరకు తలకొండపల్లి పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై ఎ.శ్రీకాంత్ తెలిపారు.

# చేవెళ్ల అసెంబ్లీ, మండల కాంగ్రెస్ కో-ఆర్డినెటర్లుగా నియామకం



**చేవెళ్ల, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** యూత్ కాంగ్రెస్ చేవెళ్ల అసెంబ్లీ, మండల కో-ఆర్డినేటర్లను నియమిస్తూ ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ నాయకులు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. చేవెళ్ల అసెంబ్లీ కో-ఆర్డినేటర్ గా పులగూర్ల మహేశ్వర్ రెడ్డి, చేవెళ్ల మండల కో-ఆర్డినేట ర్లుగా వెంకటేష్, ఫైండ్ల ప్రశాంత్ రెడ్డిలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్, చేవెళ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లారి కార్తీక్ రెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య వారికి శాలువాలు కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేస్తూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల్ పిఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గొనే ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాఆగి రెడ్డి, చేవెళ్ల మండల్ ప్రెసిడెంట్ వీరేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, పడాల ప్రభాకర్, మాజీ సర్పంచ్ నర్సింలు, రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**బచ్చన్నపేట సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామానికి చెందిన మోతుకూరి రాములు గత వారం రోజుల క్రితం మరణించగా వారి కుటుంబాని పరామర్శించి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటామని చెప్పిన బచ్చన్నపేట పి ఏ సి ఎస్ బేజాడి సిద్దులు. ఈ కార్యక్రమంలో మేకల బిక్షపతి. దొమ్మాట శేఖర్.దొమ్మాట శ్రీనివాస్.పత్తి ప్రభాకర్. మోత్కూరి యాదగిరి. ముక్క నాగయ్య. మోత్కూరి ప్రభాకర్ ఉన్నారు

# పత్తి దిగుమతులపై సుంకాన్ని రద్దు చేయడం పత్తి రైతులకు మరణ శాసనం

సంవత్సరాలలో మోదీ ప్రభుత్వం పత్తి రైతులకు సి2ం50% స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం ధరను ఎప్పుడూ ఇవ్వలేదన్నారు. 2025 సంవత్సరంలో వ్యవసాయ వ్యయ కమిషన్ ఖరీఫ్ పంటలకు ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం పత్తి ధర క్వింటాకు పదివేల 75 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.7 వేల,710 మాత్రమే ప్రకటించి క్వింటాకు 2 వేల365 నష్టం కలిగిస్తున్నారని అన్నారు. దేశంలో అత్యధికంగా పత్తి పండించే రైతులే ఆత్మహత్యలకు గురవుతున్నారని ఈ క్రమంలో పత్తిపై దిగుమతి సుంకాన్ని తొలగించడం వల్ల లక్షలాది పత్తి రైతు కుటుంబాల జీవనోపాధి మరింత తగ్గిపోయి ఆత్మహత్యల పరంపర మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

దేశంలో పత్తి సాగు విస్తీర్ణం దాదాపు 120.55 లక్షల హెక్టార్లు ఇది ప్రపంచంలోని మొత్తం పత్తి విస్తీర్ణంలో దాదాపు 36% ఉంటుందని పత్తి విస్తీర్ణం పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద దేశం అని. రాష్ట్రాలలో, మహారాష్ట్ర పత్తి సాగులో అతిపెద్ద విస్తీర్ణం కలిగి ఉండగా తరువాత గుజరాత్ తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయని పత్తి సాగులో దాదాపు 67% వర్షాధారంపై ఆధారపడి ఉంటుందన్నారు. అందుకని పత్తి రైతులకు గుదిబండగా మారే విదేశీ పత్తిపై 11% సుంకాల ఎత్తివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 2014 ఎన్నికల హామీ ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఎస్ కే యం ఆధ్వర్యంలో ఈనెల 3న అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించి తహసిల్దార్ లకు వినతి పత్రాలు ఇవ్వాలని, గ్రామాల్లో పత్తి రైతుల సమావేశాలు నిర్వహించి, తీర్మానాన్ని ఆమోదించి, నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని పత్తికి క్వింటాలుకు రూ.10, వేల75 ప్రకటించాలని 2014 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి మ్యానిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే క్షేత్రస్థాయిలో రైతులను సమీకరించి ఉధృత ఆందోళనలకు రైతు సంఘాలు పూనుకుంటాయని ఆయన హెచ్చరించారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాలను జయప్రదం చేయండి

- సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్



బచ్చన్నపేట సెప్టెంబర్ 1 (జనంసాక్షి) : సెప్టెంబర్ 1 నుండి 17వ తారీకు వరకు జరుగు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా తమ్మడపల్లి, చిన్న రామంచర్ల, గోపాల్ నగర్, పడమటికేశాపూర్, లింగంపల్లి గ్రామాలలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు అమరవీరుల స్థూపాలకు నివాళులు అర్పించి వారోత్సవాల సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబీకులను సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 225 సంవత్సరాలు పరిపాలించిన నైజాం పాలకుతో ఇబ్బంది పడ్డ ప్రజల విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పర్వతం నర్సింహులు, అన్నబోయిన రాజు, తాడెం రాములు, మన్నె లక్ష్మి, కల్పన, శాఖ కార్యదర్శి సుధాకర్, గుండా రవి, కొమ్ము శిరీష, రామగళ్ళ సుహాసిని, బోదాసు సుధాకర్, గజ్వేల్ రమేష్ , రాళ్ల బండి కనకాచారి, దండుగుల మురళీకృష్ణ సీనియర్ నాయకులు రామగళ్ళ అశోక్ తదితరులు పాల్గొన్నారు



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

చెన్నారావుపేట, సెప్టెంబర్ 1(జనం సాక్షి): మృతుల కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సోమవారం పరామర్శించారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన అంద్ర రాంరెడ్డి తల్లి అంద్ర లచ్చమ్మ అనారోగ్యంతో మరణించింది. బాపునగర్ గ్రామ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు కొర్ర లచ్యా తల్లి కొర్ర సాంక్రి అనారోగ్యంతో మరణించింది. వారి మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మాజీ ఎంపీపీ జక్క అశోక్, మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమార స్వామి, మాజీ సర్పంచ్ లు కుండె మల్లయ్య, హంస విజయరామరాజు, జున్ను తుల మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేని, కాంట్రిబ్యూట్ లేని విధంగా పెన్షన్ అందించాలి



భూపాలపల్లి, సెప్టెంబర్ 1 (జనం సాక్షి): ఉపాధ్యాయుల పాలిట శాపంగా సెప్టెంబర్ 1 నుండి అమలవుతున్న కాంట్రిబ్యూటరి పెన్షన్ విధానాన్ని రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు పరచాలని జయశంకర్ భూపాలపల్లి టీజీఈ జేఏసీ చైర్మన్ బూరుగు రవి డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఏర్పాటుచేసిన పెన్షన్ విద్రోహ దినం కార్యక్రమం లో భాగంగా భూపాలపల్లి మెయిన్ రోడ్డు నుండి కలెక్టర్ ఆఫీసు వరకు ఉద్యోగ,ఉపాధ్యాయుల అందరూ ర్యాలీ గా వెళ్లి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ రవి మాట్లాడుతూ .. ఎలాంటి షరతులు లేని, కాంట్రిబ్యూట్ లేని విధంగా పెన్షన్‌ను అందించాలని అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన ఉద్యోగికి ,ఉద్యోగ విరమణ అనంతరం ఎలాంటి అస్యూరెన్స్ లేకుండా ఉన్నటువంటి, షేర్ మార్కెట్ పెట్టుబడుల పై ఆధారపడిన ,స్థిరమైన పెన్షన్ లేని లోపభూయిష్టమైన ఈ అసంబద్ధమైన పెన్షన్ విధానాన్ని, రద్దు చేయాలని టీజీ ఈ జేఏసీ కన్వీనర్ టీజీవో అధ్యక్షురాలు విజయలక్ష్మి డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను అమలు పరచాలని జాక్ కోచైర్మన్ మార్కా రామ్మోహన్ డిమాండ్ చేశారు .ఈ పెన్షన్ విద్రోహ దినం నిరసన కార్యక్రమం లో టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి దశరథ రామారావు,రాష్ట్ర నాయకులు షఫీ సర్వార్, జ్ఞానేశ్వర్ సింగ్, సురేందర్ రెడ్డి, అన్వర్ మురళీధర్ రెడ్డి శ్రీదేవి వంశీ కృష్ణ, టీజీఓజిల్లా కార్యదర్శి సునీల్, ఆర్టీఓ సంధాని, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఏవో మురళీధర్ రావు, ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, పిఆర్టియు రాష్ట్ర బాధ్యులు మండల రవీందర్ రెడ్డి, కృష్ణ మోహన్, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి రమేష్, ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేష్ నాయక్, గణేష్, పిఆర్టియు తెలంగాణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాచర్ల శ్రీను భాధ్యులు సేవ నాయక్, టీఎస్ పిఎస్ ఇయు జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్,డిటిఎఫ్ భాధ్యులు రమణారెడ్డి,తిరుపతి, పెన్షనర్స్ సంఘ బాధ్యులు మూర్తి,త్తు టిటియూ రఘు వీర్,ధర్నా పరిశీలకులు టీఎన్జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరికృష్ణ, అంగన్వాడీ అసోసియేషన్ నుండి సరోజన, వివిధ మండలాల నుండి అన్ని సంఘాల ప్రధాన బాధ్యులు రాజ్ కుమార్,హరి ప్రసాద్, నాగరాజు, కుమార స్వామి, రామయ్య,కన్నయ్య, స్వామి,అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## వేతనాలు అందేలా చూడగలరు

### టీజీ మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కు వినతి పత్రం అందజేత



భీమదేవరపల్లి, ఆగస్టు 01(జనం సాక్షి) : భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూర్ టీజీ మోడల్ స్కూల్‌లో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాల సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గత ఆరు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ కష్టసాధ్యమైందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఫిజికల్ డైరెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్, ఆఫీస్ సబార్డినేట్, వాచ్‌మన్ తదితర హోదాల్లో పనిచేస్తున్న సిబ్బంది తమ సమస్యలపై సోమవారం టీజీ స్కూల్ ప్రిన్సిపాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే ప్రజావాణి కార్యక్రమం ద్వారా కలెక్టర్‌కి వ్రాతపూర్వకంగా తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి స్పందన రాలేదని వారు వాపోయారు. సంబంధిత డీవోకు కూడా ఫార్వర్డ్ చేయమని కోరినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల కారణంగా కుటుంబాల మౌలిక అవసరాలు తీర్చలేని స్థితి నెలకొన్నందున, పెండింగ్ వేతనాలు విడుదలయ్యే వరకు స్కూల్ విధులకు హాజరుకాలేమని స్పష్టంచేశారు.

## ఉధృతంగా గోదావరి

- భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఏఎస్పీ శివం ఉపాధ్యాయ



ఏటూరునాగారం, సెప్టెంబర్ 01(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ములుగు జిల్లాలోని ఏటూరునాగారం పోలీస్ సబ్ డివిజన్ లో ఉన్న గోదావరి నది పరివాహక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏటూరునాగారం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వాజేడు, వెంకటాపురం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని వాగులు, కుంటలు ఉధృతంగా ప్రవహిస్తున్నవని, అదే విధంగా ఎగువ నుండి భారీగా వరదనీరు వస్తుండటం వలన గోదావరి నదికి వరద ఉధృతి పెరుగుతున్నందువల్ల గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు, జాలర్లు, పడవ నడిపే వారు ఎవరూ కూడా చేపల వేటకు వెళ్ళరాదు. అవసరమైతే పోలీస్ వారి సహాయం తీసుకోవాలని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# యూరియా కోసం రైతుల తిప్పలు

- పాలకుర్తిలో రెండు రోజులుగా ఇదే వరుస
- ఒక్కో రైతుకు ఒక్కో బస్తా యూరియా పంపిణీ



పాలకుర్తి, సెప్టెంబరు 01(జనంసాక్షి) వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు వేసుకున్న రైతులకు సరిపడా ఎరువులు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వచ్చిన ఎరువులు రైతులకు అందక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార పరపతి సంఘం (ఎఫ్ఎస్సీఎస్) వద్దకు ఉదయం నుంచే రైతులు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చి క్యూకట్టారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా గొడుగులు పట్టుకొని రైతులు గంటల తరబడి నిలబడ్డారు. యూరియా లోడు లారీ రాకముందే ముందస్తుగా ఏడీఏ పరుశరాం, ఏవో శరత్చం ద్ర, ఎస్సై పవన కుమార్ ఆధ్వర్యంలో ఒక్కో రైతుకు ఒక్కో కూపన్ పంపిణీ చేశారు. మధ్యాహ్నం 2 గంటలకు ఒక్క లారి రావడంతో ఒక్కసారిగా ఎగబడ్డారు. పోలీసులు రైతులను శాంతిన చేసి క్యూలైన్లో ఉంచిన తర్వాతనే ఒక్కో రైతుకు ఒక్క బసా ఇచ్చి పంపించి వేశారు. వచ్చిన 444 యూరియా బస్తాలు రాగా, రైతులు మాత్రం వెయ్యి మందికి పైగానే వచ్చారు. యూరియా దొరకని రైతులు అధికారులను ప్రభుత్వాన్ని తిట్టుకుంటూ నిరాశతో వెళ్లిపోయారు. ఇంకో లారీ మంగళవారం తెల్లవారు జామున వస్తుందని. యూరియా అందని రైతులకు ఇస్తామని నచ్చ చెప్పి పంపించారు.

## లో లెవెల్ కాజ్వే పై నుండి ప్రవహించిన వరద నీరు



చెన్నారావుపేట, సెప్టెంబర్ 1 (జనం సాక్షి): లో లెవెల్ కాజ్వే పైనుండి వరద నీరు ఉధృతంగా ప్రవహించింది. ఆదివారం రాత్రి రెండు గంటల పాటు భారీ వర్షం కురిసింది. దీంతో నర్సంపేట నుండి నెక్కొండకు వెళ్లే ప్రధాన రహదారిలో పాత ముగ్దుంపురం గ్రామ శివారులో ఉన్న లో లెవెల్ కాజ్ పై నుండి సోమవారం వరద నీరు ఉధృతంగా ప్రవహించింది. ఈ వరద నీటిలో నుండే వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుకుంటూ రాకపోకలను కొనసాగించారు. వర్షాకాలం వస్తే ప్రతిసారి ఇలాగే ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లో లెవెల్ కాజ్వే పై బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని వాహనదారులు, ప్రయాణికులు, మండల ప్రజలు కోరుతున్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్.1 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా ప్రజలు గ్రీవిన్స్ లో పలు సమస్యలపై చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యలతో జిల్లా ప్రజలు ప్రజావాణిలో పెట్టుకున్న అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ప్రజావాణిలో గూడూరు మండలంలో నకిలీ విద్యా అర్హత సర్టిఫికెట్ తో ఉద్యోగం పొందిన గురుకుల ఉపాధ్యాయురాలి పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని నవ తెలంగాణ విద్యార్థి సంఘం (ఎన్టీవీఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్ కోరారు. దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామనికి చెందిన కొండ యాకమ్మ తన ఆధార్ కార్డు నెంబర్ ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తప్పుగా పడినదని సవరణ చేయాలని కోరారు సీరోలు మండలం కాంపెల్లి గ్రామానికి చెందిన రాంపెల్లి రవి తను మన ఊరు మన బడి క్రింద రెండు సంవత్సరాల క్రితం ఎలక్ట్రికల్ పని చేసినానని అట్టి పనికి సంబంధించి ఇప్పటివరకు ఎం.బి రికార్డు కాలేదని కావున అట్టి పనిని ఎంక్వరీ చేసి అట్టి పనిని ఎం.బి లో రికార్డ్ చేయగలరని కోరారు నెల్లికుదురు మండలం నైనాల గ్రామానికి చెందిన నాయిని శ్రీపాల్ రెడ్డి తను దీర్ఘకాలిక జబ్బుతో బాధపడుతున్నానని, తనకు వృద్ధ్యాప్య పించను ఇప్పించగలరని కోరారు తొర్రూరు మండలం బంజార నగర్ కు చెందిన దారావత్ శ్రీను నాయక్ తన తండ్రి పేరు మీద ఉన్న ఇంటి నెంబర్ ను తన పేరు మీదకు మార్చాలని కోరారు వివిధ సమస్యలతో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి లో వివిధ శాఖలకు సంబంధించి(133) దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్.పి సీఈఓ పురుషోత్తం డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు డి.సి.ఓ వేంకటేశ్వర్లు డి.హెచ్.ఎస్.ఓ మరియన్న డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ బి.సి మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు నరసింహస్వామి శ్రీనివాసరావు, సర్వే ల్యాండ్ అధికారి నరసింహ మూర్తి డి.పి.ఓ హరిప్రసాద్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, జిల్లా ఉపాధి అధికారి రజిత, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా చెట్లను తొలగించి దారులకు మరమ్మతులు వేయండి



**కడెం, సెప్టెంబర్ 1(జనంసాక్షి) :** కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ నుండి పెత్తర్పు గ్రామం మీదుగా కొత్త మద్దిపడగా గ్రామానికి వెళ్ళేటటువంటి రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించి రోడ్డుకి మరమ్మత్తులు వేయించాలని రైతులు కోరారు. నచ్చన్ ఎల్లాపూర్, మాసాయిపేట్, పెత్తర్పు , ఎలాగడప గ్రామాలకు చెందిన రైతులు ఆ దారి నుండి దాదాపు 200 పైగా ఎకరాలకు పైగా భూమికి రైత్నులకి వెళ్లడానికి ఇబ్బంది అవుతుందని అన్నారు. అటవీశాఖ భూములలో ఉన్నటువంటి చెట్ల కొమ్మలు,పిచ్చి మొక్కలు రోడ్డుపైకి రావడంతో రైతులకు పంట పొలాలకి ట్రాక్టర్లు ద్విచక్ర వాహనాలు పోవడానికి ఇబ్బందిగా మారడంతో పలు గ్రామాల రైతులు సోమవారం రోజున ఎఫ్ఆర్ఓ గీతారాని కి వాటిని తొలగించేలా అనుమతి ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. అలాగే సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మతులు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిలి రాజేందర్ యాదవ్, బుచ్చన్న, భీమన్న పలు గ్రామాల రైతులు తదితరులున్నారు.

## మహాసభలను విజయవంతం చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు

**నస్పూర్(జనంసాక్షి):** ఆగస్టు 30,31 వ తేదీలలో నస్పూర్ పట్టణంలోని గోదావరి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ హెచ్ఎంఎస్ మహాసభలకు తరలివచ్చి విజయవంతం చేసిన సెంట్రల్ కార్యా వర్గానికి,12ఏరియాలో బ్రాంచి ఉపాధ్యక్షులు, కార్యదర్శులకు, ఏరియా కమిటీలకు,ఫిట్ కార్యదర్శిలకు, కార్యకర్తలకు, అభిమానులకు, మహిళా నాయకురాలకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాంమని,ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మహాసభల యందు తీర్మానించిన వాటికోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని హెచ్ఎంఎస్ సింగరేణి విభాగం అధ్యక్షుడు తిప్పారపు సారయ్య ,వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి,బ్రాంచ్ కార్యదర్శి పొన్నగంటి అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గొల్ల కురుమల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**గూడూరు, ఆగస్టు01 (జనంసాక్షి):** 42 శాతం రిజర్వేషన్ల సాధనకై గొల్ల కురుమ యాదవులు ఐకమత్యంతో పోరాటాలకు సిద్ధం కావాలని టి పిసిసి చైర్మన్ మేకల వీరన్న యాదవ్, కురుమ సంఘం మానుకోట జిల్లా అధ్యక్షులు చీర అశోక్ అన్నారు.సోమవారం గూడూరు మండల కేంద్రంలో కురుమ సంఘం మండల అధ్యక్షులు మండల ఉపేందర్ ఆధ్వర్యంలో కురుమ సంఘం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేకల వీరన్న యాదవ్,చీర అశోక్ యాదవ్ హాజరై మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల అమలుకై గొల్ల కురుమ యాదవులు పోరాటాలకు సిద్ధం కావాలని, సెప్టెంబర్ 5న,మహబూబాబాద్ జిల్లా యశోద గార్డెన్ నర్సంపేట బైపాస్ రోడ్డులో నిర్వహించే గొల్ల కురుమల సదస్సుకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల నుండి గొల్ల కురుమ లు, అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో గొల్ల కురుమ యాదవ నాయకులు మాజీ సర్పంచ్ ఆవుల అశోక్ కురుమ, మండల కురుమ సంఘం అధ్యక్షులు మండల ఉపేందర్ కురుమ గ్రామ అధ్యక్షులు కోరే కుమారస్వామి కురుమ,జిల్లా కమిటీ మెంబర్ కిషన్,రామ సాని సురేందర్ యాదవ్, మండల మల్లేష్ కురుమ, పోతురాజు రవి కురుమ, పాల్గొన్నారు.

## ముదిరాజుల అభ్యున్నతికి సహకరించాలి

- 20వేల కుటుంబాలకు చేయూతకు సహకరించండి.
- మంత్రి శ్రీహరికి ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దబ్బేట తిరుపతి వినతి



**మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 1 (జనంసాక్షి) :** ముదిరాజుల అభ్యున్నతికి సహకరించాలని, ముదిరాజుల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో ప్రస్తావించి న్యాయం జరిగేలా చూడాలని ,మంచిర్యాల జిల్లాలో 20వేల కుటుంబాల చేయూతకు సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజుల సంక్షేమానికి కృషి చేయాలని కోరుతూ మంత్రి వాకిట శ్రీహరికి మంచిర్యాలకు చెందిన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దబ్బేట తిరుపతి విన్నవించి వినతి పత్రం అందజేశారు. చేపల చెరువులు, పండ్ల తోటలతో స్వయం ఉపాధి పొందే తమకు నాబార్డ్ రుణాలు కేటాయించాలని మంత్రిని కోరారు. ఈ విషయమై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి న్యాయం చేయాలని కోరాగా. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# గిరిజన దర్బార్ దరఖాస్తులను పరిష్కరించాలి

**ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా**



**ఏటూరునాగారం, సెప్టెంబర్ 01(జనంసాక్షి) :** ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (20) దరఖాస్తులు జె వసంత రావు అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి కి స్వయంగా గిరిజనులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం రాజ్ కుమార్ పరిపాలన అధికారి, ఎం సురేష్ బాబు ఎస్ఓ – ఓడి ఐటిడిఏ, వై కిషోర్ కుమార్ డిప్యూటి తహసిల్దార్ ఆర్వో ఎఫ్ ఆర్ ఐటిడిఏ, ఏ అనిల్ డిప్యూటి తహసిల్దార్ ఎస్డిసి ఐటిడిఏ, ఆర్ మహేందర్ ప్రోగ్రాం ఆఫీసర్ డిప్యూటి డిఎంహెచ్వో ఐటిడిఏ, కె క్రాంతి కుమార్ డిప్యూటి డిఎంహెచ్వో, కొమురం ప్రభాకర్ పేసా కో ఆర్డినేటర్, అల్లెం కిషోర్ జియాలజిస్ట్, ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆర్ఐటిఐ, సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదానం



**పరకాల, సెప్టెంబర్ 1 (జనం సాక్షి):** పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా పరకాల క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పెద్ద ఎత్తున రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ శోదా అనిత రామకృష్ణ, మాజీ కౌన్సిలర్స్, వివిధ మండలాల మాజీ ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంగరలో విషాదం బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య



**భీమదేవరపల్లి, ఆగస్టు 01(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామంలో దారుణ సంఘటన చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన ఒక వృద్ధురాలు బావిలో దూకి ప్రాణాలు తీసుకోవడంతో గ్రామం మొత్తం విషాద ఛాయలు అలుముకున్నాయి. వంగర ఎస్సై దివ్య తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి వంగర గ్రామానికి చెందిన దాడి భూమయ్య (78), ఆయన భార్య లక్ష్మి (70) వ్యవసాయం చేసుకుంటూ కష్టపడి జీవనం సాగిస్తూ వచ్చారు. వారికి ఇద్దరు కుమారులు ఉండేవారు. అయితే దురదృష్టవశాత్తూ ఇద్దరూ కొన్నేళ్ల క్రితమే అనారోగ్యం మరియు ఇతర కారణాలతో మరణించారు. ఈ ఘటన దంపతులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. తన ఇద్దరు కుమారులను కోల్పోవడంతో లక్ష్మి ఎప్పుడూ మన బాగోగులు ఎవరు చూసుకుంటారు, భవిష్యత్తు ఎలా ఉంటుందోనని ఆవేదన వ్యక్తం చేసేది. భర్త భూమయ్య ఎంతగానో సర్ది చెప్పి ధైర్యం చెప్పినా, లక్ష్మి మాత్రం ఆ బాధను మరిచిపోలేకపోయింది. క్రమంగా ఆమె మానసికంగా కృంగిపోయి, జీవితంపై విరక్తి చెందింది. ఆదివారం మధ్యాహ్నం సమయంలో ఆమె ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిపో యింది. కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ తెలియలేదు. చివరికి సోమవారం ఉదయం గ్రామ శివారులో ఉన్న ఒక వ్యవసాయ బావిలో లక్ష్మి మృతదేహాన్ని గుర్తించారు. ఈ దృశ్యం చూసిన కుటుంబ సభ్యులు కన్నీరు మునిగిపోయారు. సమాచారం అందుకున్న వెంటనే వంగర పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త దాడి భూమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

## జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో లైబ్రరీ ప్రారంభం



**ములుగు/వెంకటాపూర్,సెప్టెంబర్01(జనం సాక్షి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు చదువుకోవడం కోసం జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి చొరవ తీసుకొని విద్యార్థులు చదువును దృష్టిలో ఉంచుకొని నూతన లైబ్రరీని ప్రారంభించడం జరిగింది.ఇందులో విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలతో పాటు మేధావుల జీవిత చరిత్రలను కూడా ఉంచడం జరిగిందని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి తెలియజేశారు.ప్రతి విద్యార్థి లైబ్రరీని వినియోగించుకొని ఉన్నతమైన స్థానానికి వెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.